## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:50 | శనివారం , సెప్టెంబర్ 13, 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00





# "చింతా మధురవాణి"

# ఎన్ని డిపార్ట్మెంట్లు మీద నీ మధురాన్ని విరజల్లావమ్మా..??

మిగతాది 2లో

## చింతా మధురవాణి నీ శాష్టాలతో రైల్వే కోడూర్ పట్టణానికి పెద్ద వన్నె తెచ్చావమ్మా...!!

## బొగ్గు బ్లాక్‌లు దక్కకపోవడంతో సింగరేణి ఇబ్బందులు ఎదుర్కొంటోంది



- సింగరేణి సంస్థ కేవలం బొగ్గు గనులకే కాకుండా ఇతర ఖనిజాల వైపు కూడా అడుగులు వేస్తోంది.
- సింగరేణి సంస్థకు అదనంగా బొగ్గు బ్లాక్‌లు కేటాయించకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటుంది.
- కర్ణాటకలోని రాయచూర్, దేవదుర్గ్ బెల్ట్‌లో రాగి, బంగారం ఖనిజాల అన్వేషణలో సింగరేణి పాల్గొంది.
- రాగి, బంగారం మైనింగ్ చేసే ఏ సంస్థ అయినా సింగరేణికి 37.75 శాతం రాయల్టీ చెల్లిస్తుంది.

2లో..



## ఆనాడు మీ నాయన చేసిన పనేంది.. అప్పుడు మీకు సిగ్గు లేదా..? కేటీఆర్‌పై మంత్రి జూపల్లి ఫైర్

2 లో

# పరీక్షల సన్నద్ధతలో ఉండండి..

**త్వరలోనే జాబ్ క్యాలెండర్: నిరుద్యోగులకు మంత్రి పొన్నం కీలక సూచన**



- నిరుద్యోగులు ఆందోళన చెందొద్దని, త్వరలోనే జాబ్ క్యాలెండర్ విడుదల అవుతుందని తెలిపారు.
- జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగ నియామకాలు వేగంగా పూర్తి చేస్తామని, నిరుద్యోగులు పరీక్షలకు సిద్ధంగా ఉండాలని సూచించారు.
- అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే దాదాపు 65 వేల ఉద్యోగాలు ఇచ్చామని, గత ప్రభుత్వ నిర్ణయాల వల్ల పెండింగ్‌లో ఉన్న ఉద్యోగాలను కూడా పరిష్కరించామని పేర్కొన్నారు.

2 లో



# బాసర టు భద్రాచలం టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్

- ప్రధాన ఆలయాల వద్ద శాశ్వత ఘాట్స్ నిర్మించాలి
- ఒకే సారి 2 లక్షల మంది స్నానం చేసే వీలుండాలె
- స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఘాట్స్ డిజైన్ చేయండి
- టూరిజం, ఇరిగేషన్, ఎండోమెంట్ కోఆర్డినేట్ చేసుకోవాలె

## గోదావరి పుష్కరాలపై సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్: గోదావరి పుష్కరాల నేపథ్యంలో బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రధాన ఆలయాల వద్ద శాశ్వత ఘాట్స్ నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఒకే సారి రెండు లక్షల మంది స్నానాలు చేసేందుకు వీలుగా ఘాట్లు ఉండాలని సూచించారు. ఇవాళ కమాండ్ కంట్రోల్ సెంటర్?లో 2026లో వచ్చే గోదావరి పుష్కరాలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతో పాటు ఇతర ఆలయాల జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారుల సమీపంలో ఉన్న గోదావరి పరీవాహక ఆలయాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న ఘాట్స్?ను విస్తరించడంతో పాటు రోడ్లు, ఇతర సౌకర్యాలను శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్

పేజి 2లో ▶

# "చింతా మధురవాణి" ఎన్ని డిపార్ట్మెంట్లు మీద నీ మధురాన్ని విరజల్లావమ్మా..??

▶ రాజకీయ నాయకులని... ఉపాధ్యాయుల్ని... కార్పొరేషన్ అధికారుల్ని.. మత్తుకు ద్రోహదావదే యువతిని... మరియు రక్షికభటులని... నిరుద్యోగులు యువతిని... ఫిల్లింగ్ స్టేషన్ ఓనర్ల ని... ట్రావెల్స్ వాళ్ళని... రైల్వే డిపార్ట్మెంట్ వాళ్ళని... మరి ఇంకెన్నో డిపార్ట్మెంట్ స్..??

▶ చింతామదుర వాణి కి సహకరించిన కెనర బ్యాంకు ఉద్యోగస్తులు 15 మంది మీద వేటు..??

▶ ఇదే తరహాలో శ్రీరామ చిట్స్ వారు.. మధురవాణి కి సహకరించిన వారి పైన త్వరలో ఎంక్వయిరీ..??



మొదటిపేజీ తరువాయి

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ సెప్టెంబర్ 12
జనసముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని రైల్వే కోడూరు మండలంలో న్యూ కృష్ణ నగర్ లో కాపురం ఉంటున్న కిలాడీ లేడీ డాన్ చింతామదుర వాణి ఇంటిని జప్తు చేసిన కెనర బ్యాంక్ ఆఫీసర్లు... ఈ కిలాడి లేడి డాన్ వల్ల ఇప్పుడున్న కెనర బ్యాంకులోని 15 మంది సిబ్బంది ఉద్యోగాలు ఉంటాయో.. ఉడతాయో.. తెలియని పరిస్థితి..!! అంతేగాక చింతామదుర వాణి తమ్ముడు పొట్టి పాటి పవన్ నీ కూడా తను చేస్తున్న అరాచకాలు కువైట్ దేశస్తులు తెలుసుకొని అతనిని జైల్లో పెట్టి ఇక గల్ఫ్ దేశం వెళ్ళకుండా పాస్పోర్ట్ లో ఎర్ర ముద్ర వేసి పంపించడం.. ఈ చింతామదురు వాణి అనంతపూర్ వాసులను కూడా ఒక కోటి 16 లక్షల రూపాయలు(1,16,00000) మోసగించడంతో వారు అనంతపురంలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా పోలీసు వారు త్వరగా స్పందించి.. ఈ లేడీ డాన్ చింతామదుర వాణి ని వారి భర్త చింతా రామ సుబ్బారెడ్డి నీ అరెస్టు చేసి 52 రోజులు రిమాండ్ కు పంపడం జరిగినది... ఈ లేడీ డాన్ చింతామదుర వాణి ఇంకా ఎంత మందిని మోసం చేసింది.. మోసపోయిన వారు ఒక్కొక్కరుగా బయటకు వచ్చి చెపుతుంటే వారి యొక్క గాధ వర్ణనాతీతం, మధురవాణి చేష్టలతో రైల్వేకోడూరు పట్టణానికి పెద్ద వణ్నె తెచ్చావమ్మా..!! వృద్ధులైన రుద్రరాజు బలరాం రాజు భార్య సుజాతమ్మ నీ యమార్చి దాదాపుగా ఒక కోటి ఆరు లక్షల రూపాయలు తీసుకోవడం అందులోకి 32 లక్షలు మాత్రమే ఇచ్చి మిగిలిన డబ్బులు అడిగితే నీవు సచ్చిపో నీ ఇన్సూరెన్స్ వస్తే కట్టుకుందువు. అంటూ ఈ వృద్ధులను మాట్లాడడం..!! ఏ బ్యాంకు వారిని అయితే నీ మధురాన్ని విరజిమ్మి నీ చేతల్లో పట్టుకొని ఆడించావో అందులో కెనరా బ్యాంక్ వారు మీ ఇంటిని సీజ్ చేయడం ఆ బ్యాంకులో పని చేస్తున్నా దాదాపుగా 15 మంది ఆఫీసర్లు మీద ఎంక్వయిరీ జరగడం.. నీకు సహరించిన వారిని సస్పెండ్ చేయాలని నిర్ణయం తీసుకోవడం..?? అంతేకాక ఇప్పటివరకు శ్రీరామ్ చిట్స్ బ్రాంచ్ వారిపైన ఎటువంటి ఎంక్వయిరీ చేయకుండా నీ పలుకుబడితో నీ మధురాన్ని కి ఆశపడి ఈ ముసలి దంపతులు కంప్లైంట్ ఇచ్చిన ఆ కంప్లైంట్ కి సరైన సమాధానం రానివ్వకుండా, ఎవరికి ఏమేమి ఇచ్చావో త్వరలోనే ఎంక్వయిరీ ఆఫీసర్స్ వచ్చి ఎంక్వయిరీ చేసినప్పుడు వీళ్ళందరూ యొక్క పూర్తి బండారం బయటపడటం ఖాయమని, సుపీరియర్ రిటైర్డ్ ఆఫీసర్స్, మరియు విద్యావంతులు, రైల్వే కోడూరు ప్రజలు, చింతా మధురవాణి మరియు వారి భర్త చింతా రామ సుబ్బారెడ్డి( కొర్లకుంట, సంజీవపురం) మరియు పొట్టి పాటి పవన్ వల్ల ఇబ్బంది పడి నష్టపోయిన బాధ్యులు చెప్పుకొచ్చారు... మాకు న్యాయం జరిగే వరకూ ఈ చింతా మధురవాణి కుటుంబాన్ని వదిలే ప్రసక్తే ఉండదు. వారికి సహకరించిన అనుచరులు మీద కూడా మేము కంప్లైంట్ ఇవ్వడం జరుగుతుంది అంటూ చెప్పుకొచ్చారు....

---

# ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ప్రమాణం

**రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేయించిన ద్రౌపది ముర్ము హాజరైన ప్రధాని మోడీ, పలువురు ప్రముఖులు**



భారత నూతన ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీతోపాటు–, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఏపీ డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. మాజీ రాష్ట్రపతులు, మాజీ ప్రధానులు, మాజీ ఉప రాష్ట్రపతులనూ ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఉప రాష్ట్రపతులు జగదీప్ ధన్‌ఖడ్, వెంకయ్యనాయుడు, హమీద్ అన్సారీ తదితరులు కూడా హాజరయ్యారు. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, పియూష్ గోయెల్, ధర్మేంద్ర ప్రదాన్ సహ పలువురు కేంద్ర మంత్రులు, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, ఎన్డీయే కూటమికి చెందిన నేతలు, ఎంపీలు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ఉప రాష్ట్రపతి ఎన్నికకు ఈనెల 9న జరిగిన పోలింగ్‌లో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ తన సమీప ప్రత్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిపై 152 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఎన్నిక లాంఛనాలన్నీ పూర్తి కావడంతో గురువారం మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేశారు. దీంతో మహారాష్ట్ర బాధ్యతలను గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు రాష్ట్రపతి ముర్ము అప్పగించారు. ఆర్ఎస్ఎస్, జన్‌సంఘ్ లాంటి సంస్థలతో 16 ఏండ్లకే రాధాకృష్ణన్ రాజకీయ జీవితం ప్రారంభమైంది. 1996లో తమిళనాడు బీజేపీ కార్యదర్శిగా, 2003 నుంచి 2006 మధ్య అధ్యక్షుడిగా పనిచేశారు. ఆ సమయంలో ఆయన రాష్ట్రంలో 93 రోజుల పాటు 19 వేల కి.మీ రథయాత్ర నిర్వహించారు. 2024, జూలై 31న ఆయన మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు జార్ఖండ్ గవర్నర్‌గా ఏడాదిన్నర పాటు చేశారు. తెలంగాణ ఇన్‌చార్జి గవర్నర్‌గా, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ పనిచేశారు. 1998, 1999లో కోయంబత్తూర్ నుంచి ఆయన రెండుసార్లు ఎంపీగా చేశారు.

---

## తెలంగాణలో పలు జిల్లాలకు అతి భారీ వర్షసూచన



హైదరాబాద్: ఉపరితల ఆవర్తనం ప్రభావంతో బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో శుక్ర, శనివారాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసే వీలుందని తెలిపింది. ఆదివారం మరికొన్ని జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే అవకాశముందని వాతావరణ కేంద్రం పేర్కొంది.

ఇవాళ ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది. శనివారం నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. వర్షాల ప్రభావంతో గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే వీలుందని తెలిపింది.

## బొగ్గు బ్లాక్‌లు దక్కకపోవడంతో సింగరేణి ఇబ్బందులు ఎదుర్కొంటోంది

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: సింగరేణి సంస్థ కేవలం బొగ్గు గనులకే పరిమితం కాకుండా ఇతర ఖనిజాల వైపు కూడా మళ్లుతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. సింగరేణి సీఎండీ బలరాంతో కలిసి సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "ప్రపంచంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా సింగరేణి మారుతోంది. ఈ సంస్థ కేవలం ఉపాధికే పరిమితం కాకుండా స్థానికులకు ఒక నమ్మకం కలిగిస్తోంది. సింగరేణి సంస్థకు అదనంగా రావాల్సిన బొగ్గు బ్లాకులు దక్కకపోవడం, కొత్త బ్లాకులు కేటాయించకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటోంది. కర్ణాటకలోని రాయచూర్, దేవదుర్గ్ బెల్ట్‌లో రాగి, బంగారం ఖనిజాల అన్వేషణలో సింగరేణి పాల్గొంది.

రాగి, బంగారం మైనింగ్‌ను ఏ సంస్థ చేసినా సింగరేణికి 37.75శాతం రాయల్టీ వస్తుంది. కీలక ఖనిజాల వెలికితీతలో కూడా కేంద్రం సింగరేణి సంస్థకు అవకాశం కల్పించాలి. గ్రీన్ ఎనర్జీలో కూడా ఈ సంస్థ ప్రవేశించింది. పలు రాష్ట్రాల్లోని ఎన్టీపీసీలకు సింగరేణి బొగ్గు సరఫరా చేస్తోంది. మన రాష్ట్రంలో మరో 25 ఏళ్లకు సరిపడా మాత్రమే బొగ్గు నిల్వలు ఉన్నాయి. సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనకపోతే బొగ్గు బ్లాక్‌లు ప్రైవేటు వ్యక్తులకు వెళ్తాయి. సత్తుపల్లి, కోయగూడెం బ్లాక్‌లు ఇప్పటికే ప్రైవేటు వ్యక్తులకు వెళ్లాయి" అని భట్టి విక్రమార్క వివరించారు.

## పరీక్షల సన్నద్ధతలో ఉండండి..

మొదటిపేజీ తరువాయి

సిద్దిపేట: నిరుద్యోగులకు మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక సూచన చేశారు. నిరుద్యోగులు ఆందోళన చెందొద్దని.. త్వరలోనే జాబ్ క్యాలెండర్ వస్తుందని తెలిపారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగ నియామకాల ప్రక్రియ వెంట వెంటనే పూర్తి చేస్తామని.. నిరుద్యోగులంతా పరీక్షల సన్నద్ధతలో ఉండాలని సూచించారు. శుక్రవారం (సెప్టెంబర్ 12) సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువును సందర్శించిన మంత్రి పొన్నం గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో తెలంగాణ పోరాటానికి మూలమైన నీళ్లు, నిధులు, నియామకాల్లో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామని పేర్కొన్నారు. ఉద్యోగ నియామకాలకు సంబంధించి గత ప్రభుత్వం తీసుకున్న అనేక నిర్ణయాలు వివాదాస్పదమై పెండింగ్?లో ఉన్నప్పటికీ వాటినన్నింటిని పరిష్కరించి అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే దాదాపు 65 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. గ్రూప్ 1 పరీక్షల నిర్వహణ విషయంలో కొన్ని లోపాలున్నాయనే కారణంతో కోర్టు ఒక తీర్పు ఇచ్చిందని.. కోర్టు నిర్ణయాన్ని అందరూ స్వాగతించాలన్నారు.

కానీ కోర్టు తీర్పును ఆసరాగా చేసుకుని బీఆర్ఎస్, బీజేపీ మొత్తం పరీక్షనే రద్దు చేయాలని కోరుతూ రాక్షాసానందం పొందుతున్నారని.. ఇది దురదృష్టకరమన్నారు. నిరుద్యోగుల పక్షాన నిలబడి, వారికి అండగా ఉండి బాధ్యతగల ప్రతిపక్షంగా ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇస్తే మంచిదని సూచించారు. ఎక్కడైనా న్యాయపరమైన చిక్కులు ఉంటే వాటిని అధిగమించి ముందుకు వెళ్లాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుందని తెలిపారు.

## బాసర టు భద్రాచలం టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్: సీఎం రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

పుష్కరాల సమయంలో దాదాపు రెండు లక్షల మంది ఒకే సారి స్నానాలు ఆచరించేందుకు వీలుగా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రతి ఆలయానికి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వేర్వేరు డిజైన్లలో ఘాట్లు నిర్మించాలని అన్నారు. ఇందు కోసం పర్యాటక శాఖతో పాటు నీటిపారుదల, దేవాదాయశాఖలు కలిసి సమన్వయంతో పనిచేయాలని అన్నారు. సమావేశంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మూడు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### ఏపీ మద్యం కేసు.. సంగారెడ్డి జిల్లాలో సిట్ సోదాలు

సంగారెడ్డి: ఏపీ మద్యం కేసుకు సంబంధించి తెలంగాణలోని సంగారెడ్డి జిల్లాలో సిట్ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఇస్మాయిల్‌ఖాన్‌పేటలోని గ్రీన్‌టెక్ ఇంజినీరింగ్ సిస్టమ్‌లో 9 మంది సభ్యులతో కూడిన సిట్ బృందం సోదాలు చేపట్టింది. సంస్థ యజమాని సందీప్‌రెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నిస్తున్నారు. లిక్కర్ స్కామ్‌కు సంబంధించి హైదరాబాద్, విశాఖలోని నర్రెడ్డి సునీల్ కుమార్‌రెడ్డికి చెందిన 10 కంపెనీల్లో సిట్ అధికారులు నిన్న సోదాలు నిర్వహించిన విషయం తెలిసిందే.

## ఆనాడు మీ నాయన చేసిన పనేంది.. అప్పుడు మీకు సిగ్గు లేదా..? కేటీఆర్?పై మంత్రి జూపల్లి ఫైర్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు సిగ్గుందా అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి జూపల్లి కృష్ణారావు ఫైర్ అయ్యారు. శుక్రవారం (సెప్టెంబర్ 12) ఆయన గాంధీభవన్?లో మీడియాతో మాట్లాడుతూ.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై కేటీఆర్ వ్యాఖ్యలు సిగ్గు చేటన్నారు. ఎమ్మెల్యేలను సిగ్గుందా అని కేటీఆర్ మాట్లాడటం తగదన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆనాడు మీ నాయన కేసీఆర్ చేసిన పనేంది..? మీరు ఆనాడు పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించలేదా..? ఆనాడు మీరు పక్క పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకున్నప్పుడు మీకు సిగ్గులేదా అని కౌంటర్ ఇచ్చారు. అధికారంలో ఉన్నప్పుడు వేల కోట్లు దోచుకుని ఇప్పుడు సిగ్గుందా అని మాట్లాడటం విడ్డూరం అన్నారు.

కేటీఆర్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు విషయంలో ఏదున్నా స్పీకర్ చట్ట ప్రకారం నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రాదని తాను అన్నట్లుగా బీఆర్ఎస్ నేతలు తన వ్యాఖ్యలను వక్రీకరించారని మంత్రి జూపల్లి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రాజన్న ఆలయం వద్ద 150 మంది పేదలకు భక్తులకు అన్నదానం

- 1603 రోజులుగా అన్నదాన కార్యక్రమాలు

**జనసముద్రం న్యూస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 12**

ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1603 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున రాజన్న ఆలయం వద్ద 150 మంది పేదలకు అన్నార్తులకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ముంబై వాస్తవ్యులు నడిమెట్ల ఎల్లప్ప భారతి దంపతులు మరియు వీరి కుమారుడు కూతుళ్లు వివేక్ సద్గుణ స్వప్న , పితృపక్షాల సందర్భంగా తమ్మిశెట్టి శ్రీనివాస్ జ్ఞాపకార్థం వీరి చెల్లె బావ కరీంనగర్ వాస్తవ్యులు రేపాక చంద్రప్రభ లక్ష్మణ్ దంపతులు,



పితృపక్షాల సందర్భంగా రాగంపేట భూలక్ష్మి గారి జ్ఞాపకార్థం వీరి కూతుళ్లు పవన శారద శైలజ శ్యామల మరియు కుటుంబ సభ్యులు, మనుమని మరియు కూతురు పుట్టినరోజు సందర్భంగా బీరెడ్డి ఆరోగ్య రెడ్డి విమల జ్యోతి దంపతులు, కుమారుని పుట్టినరోజు సందర్భంగా పోతారం నవీన్ సౌమ్య దంపతులు శాశ్వత దాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహాలత దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని, ఒక్క పూటైనా పేదలకు భోజనం అందించ డానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని 9246939388 నంబరుకు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, డాక్టర్ బెజ్జంకి రవీందర్, వొడ్యాల వేణు, సగ్గు రాహుల్, పసుల శ్రీధర్, నమిలకొండ పవన్ కుమార్, వజ్జల సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువును తలపించిన పెద్దపాపయ్యపల్లె జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రాంగణం

**జనసముద్రం న్యూస్ హుజురాబాద్ సెప్టెంబర్ 12**



రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు దంచి కొట్టాయి.గురువారం హుజూరాబాద్ లో కుండపోత వర్షం పడగా దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రాకపోకలు స్తంభించాయి.పలుచోట్ల వాగులు, చెరువులు పొంగిపొర్లగా పంట పొలాలు మునిగిపోయాయి. ఇండ్లలో కి నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. హుజురాబాద్ మండలం లోని పెద్ద పాపయ్య పల్లె జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల ప్రాంగణం చెరువుల మారింది. ఉదయం పిల్లలు పాఠశాలకు రావాలంటే వరద నీరును దాటుకొని రావడానికి నానా ఇబ్బందులు పడ్డారు. పాఠశాల ప్రాంగణం మొత్తం చిత్తడి గా మారి చెరువులో తలపించింది. అధికారులు స్పందించి ప్రాంగణం లో మోరం పోయించాలని గ్రామ యువత కోరుకుంటున్నారు

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బండ నర్సయ్య

**జనసముద్రం. కోనరావుపేట. సెప్టెంబర్ 12.**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కొనరావుపేట మండల ప్రాథమిక వ్యవసాయ కమిటీ ఛైర్మన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ బండ నర్సయ్య,వట్టిమల్ల మాజీ సర్పంచ్,మాజీ ఎంపీటీసీ దర్శనాల శంకరయ్య తదితరులతో కలసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.. వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు ఫ్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,బీసీ బిడ్డ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారి నాయకత్వంలో రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న.

# ఆశ్రమ పాఠశాల వర్కర్ల నిరవధిక సమ్మె

- టైం స్కేల్ ఏర్పాటు చేయాలి

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 12**

ఉద్యోగ భద్రత కల్పిస్తూ పర్మినెంట్ చేయాలి వర్కర్లు మరణిస్తే కుటుంబానికి ఉద్యోగం ఆశ్రమ పాఠశాల వర్కర్ల సంఘం నాయకురాలు మబ్బు లక్ష్మమ్మ గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న డైలీ వేజ్, కాంటినెంట్ ఉద్యోగులు తమ డిమాండ్ల సాధన కోసం నిరవధిక సమ్మెకు దిగారు. ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించినా సమస్యలు పరిష్కారం కానందున చివరి మార్గంగా సమ్మెకు దిగామని వర్కర్లు పేర్కొన్నారు.ఎన్నో ఏళ్లుగా అదే స్థాయిలో పని



చేస్తూ జీతాల్లో ఎలాంటి పెరుగుదల లభించడం లేదని వర్కర్లు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే టైం స్కేల్ అమలు చేసి వేతనాలు పెంచాలని వారు డిమాండ్ చేశారు.దశాబ్దాలుగా తాత్కాలికం పేరుతో సేవలందిస్తున్న తమకు శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాలని, పర్మినెంట్ చేయాలని వర్కర్లు కోరుతున్నారు.ప్రస్తుతం జీతాల చెల్లింపులో ఆలస్యం జరుగుతోందని, కనీస వేతనాలు సైతం సకాలంలో అందడం లేదని వారు ఆరోపించారు. కలెక్టర్ గెజిట్ విడుదల చేయాలని వర్కర్లు డిమాండ్ చేస్తున్నారు. సేవలో ఉన్న సమయంలో మరణించిన వర్కర్ల కుటుంబాలను ఆదుకునేందుకు వారిలో ఒకరికి తక్షణమే ఉద్యోగం కల్పించాలని వర్కర్లు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.వీటిని తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని సమ్మె కమిటీ స్పష్టం చేసింది. కార్యక్రమంలోడివిజన్ అధ్యక్షులు బుజ్జి అలివేలమ్మ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి ప్రచార కార్యదర్శి రవి వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

# కీసరగుట్ట దేవాలయ అభివృద్ధికి 202 కోట్లు

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 12**



కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని యాదగిరిగుట్ట తరహాలో అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించిన ఈ ప్రాజెక్టు కోసం 202 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. దేవాదాయ ధర్మ శాఖ మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తుంది. దీంతో దేవాలయ అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయి. దీనిపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రెండు రోజుల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు కేటాయించాలి

- కేటాయించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో పేదలు ఆక్రమించుకుంటారు
- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.12) జనసముద్రం న్యూస్**

బీబీనగర్ మండల పరిధిలోని కొండమడుగులో 9 ఏళ్ల క్రితం నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను రెండు రోజుల్లో పేదలకు కేటాయించకపోతే,సిపిఎం ఆధ్వర్యంలో అట్టి ఇండ్లను పేదలు ఆక్రమించుకుంటారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి అన్నారు.శుక్రవారం రోజున డబుల్ బెడ్ రూమ్



ఇండ్ల వద్ద పేదలతో సమావేశం నిర్వహించిన సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే సిపిఎం ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద నిరసన కార్యక్రమం అదేవిధంగా మండల తహశీల్దార్ కు,గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతిపత్రాల ద్వారా సమస్యను తెలిపినప్పటికీ పది,పదిహేను రోజులు అవుతున్నా సమస్యను పట్టించుకోకపోవడం దారుణమన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు అవుతున్నప్పటికీ నిర్మాణమై ఉన్న ఈ ఇండ్లను పేదలకు కేటాయించే విషయంలో నిర్లక్ష్యం చేయడం సరైనది కాదని అన్నారు.స్థలాలు ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం రుణాలు ఇస్తున్నారు తప్ప,నిర్మాణమై ఉన్న ఇండ్లను స్థలాలు లేని పేదలకు ఎందుకు కేటాయించట్లేదని ప్రశ్నించారు.30 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను 30 మందికి కేటాయిస్తే ఇంకా స్థలాలు లేని పేదలు 100 మందికి పైగా ఉంటారని,వారికి సర్వేనెం.120 లోని ఏడెకరాల ప్రభుత్వ భూమిలో స్థలాలు కేటాయించి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,సీనియర్ నాయకులు ఎరుకలి బిక్షపతి,శివగళ్ల పాండు,పెంటబోయిన బాలయ్య,అశోక్,సుధా,అరుణ,జ్యోతి,సొప్పరి లావణ్య,మీసాల వరలక్ష్మి,పాశం బుచ్చమ్మ,మంద మంగమ్మ, రామిడి మంజుల, పెంటపోయిన ఉమాదేవి, అనురాసి మంజుల,పొన్న అండాలు, వాకిటి అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తాం

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్
- ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం అందజేసిన అంగన్వాడీ టీచర్లు

**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 12**



ఉట్నూర్ : అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ హామీ ఇచ్చారు. ఖానాపూర్ డివిజన్ లోని అంగన్వాడీ కార్యకర్తలు శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి వారి సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. ఖానాపూర్ ప్రాజెక్టుకు రెగ్యులర్ సిడిపిఓ ను నియమించాలని, ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు నెలసరి జీతం రూ. 18 వేలకు పెంచాలని, అంగన్వాడీ కార్యకర్తలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. వారి సమస్యలను విన్న ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# పొగాకు తీసుకుంటే క్షయ వ్యాధి సోకుతుంది

**జనసముద్రం. ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 12.**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట లో క్షయ వ్యాధి అవగాహన పై టి.బి ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రాం, ఉచిత సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.మండల. ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డా. సారియా అంజూమ్ ఆధ్వర్యంలో టి.బి ముక్త్ భారత్ అభియాన్ బండలింగంపల్లి ఉప ఆరోగ్యకేంద్రలో నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టి.బి. సూపర్వైసర్ మహిపాల్ మాట్లాడుతూ.... ఇందులో షుగర్, క్యాన్సర్, బీపీ,దీర్ఘకాలిక వ్యాధులు,పొగాకు తీసుకునే



వారిలో క్షయ వ్యాధికి గురయ్యే అవకాశం ఎక్కువ గా ఉన్నాయన్నారు. క్షయ లక్షణాలు రెండు వారాలు మించి దగ్గు,జ్వరం, ఆకలి లేకపోవడం, రాత్రిపూట చెమటలు పట్టడం, బరువు తగ్గడం,వున్న వారు తేమడ పరీక్షలు చేయించుకోవాల్సిందిగా సూచించారు.145 మంది పైగా టిబి స్క్రీనింగ్ 26 మంది అనుమానితుల నుండి తేమడ నమూనాలను సేకరించి ల్యాబ్ కి పంపించమన్నారు.15 మంది సింటమేటిక్ వాళ్ళని ఎక్స్రే కి సిరిసిల్ల మెడికల్ కాలేజ్ రేడియాలజీ ల్యాబ్ కి రెఫర్ చేసామన్నారు. అందులో క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి 6 నెలల పాటు పూర్తి ఉచితంగా పరీక్షలు, మందులు ఇస్తామన్నారు.అలాగే నిక్షయ్ పోషన్ ద్వారా వ్యాధిగ్రస్తులకు నెలకి 1000/- రూ. పౌష్టికాహారం కోసం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి. బి. సూపర్వైజర్, మహిపాల్, పద్మ, రేవతి, ఏఎన్ఎంలు కమల,భారతి మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# శంకరపట్నం మండలం లో వాగుల విజృంభణ

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 12**



గురువారం కుండపోత వర్షం శంకరపట్నం మండలంలో విస్తారంగా కురిసింది. రెండు గంటలపాటు ఎడతెరపి లేకుండా కురిసిన వానతో వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహించాయి. చెరువులు, కుంటలు, జలాశయాలు నిండి మత్తళ్లు పోసి పారుతున్నాయి.వర్షంతో అర్కండ్ల , చర్లపల్లె వాగులు పొంగిపొర్లి రాకపోకలకు అంతరాయం కలిగించాయి. స్థానికంగా పలువురు వాగులు ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయి. దీంతో ప్రజలు బయటకు వెళ్లడానికే ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వ్యవసాయ క్షేత్రాల్లో భారీగా నీరు చేరడంతో వరి పంటలు మునిగిపోయాయి. రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షం మరికొంతకాలం కొనసాగితే పంట నష్టం తప్పదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఈరోజు కల్వకుర్తి పట్టణ కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయాలు ముట్టడి

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 12**

వికలాంగుల పెన్షన్ రూపాయలు 6000 పెంచాలని మరియు వృద్ధులు వితంతులు ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికులతో పాటు ఇతర పెన్షన్ దారుల పెన్షన్ రూపాయల 4000 ఇవ్వాలని అలాగే దరఖాస్తు చేసుకున్నావారికి నూతన పెన్షన్లు మంజూరు చేయాలని ఎంఆర్పిఎస్ డిమాండ్ చేస్తున్నాం నిరుపేదలైన వికలాంగులకు చేయి తప్పించేదారులకు న్యాయం చేయాలని లేని పక్షాన రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు శ్రీకారం చుడతామని తెలంగాణ రాష్ట్రం అతలాకుతలాం



చేసేంత శక్తి సామర్థ్యం ఎమ్మార్పీఎస్ ఉందని మేము గర్వంగా చెప్పుకుంటున్నాం ,, ఈ రోజు ప్రెస్ మీట్ కల్వకుర్తిలో పెట్టడం జరిగింది కార్యక్రమంలో ముఖ్య అతిథులు ఎమ్మార్పీఎస్ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు కలకొండ యాదగిరి మాదిగ గారు అదేవిధంగా కల్వకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ దూల రామస్వామి అచ్చంపేట నియోజకవర్గం ఇన్చార్జి దొబ్బల నరసింహులు మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# బాలాజీ సింగ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 12**



నాగర్ కర్నూలు జిల్లా మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్ గారి తండ్రి రతన్ సింగ్ ఈరోజు ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ గారు వారి నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాలతో నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు . వారి వెంట మున్సిపాలిటీ మాజీ చైర్మన్లు శ్రీశైలం. సత్యం. కాటన్ మిల్ అధ్యక్షులు సూర్య ప్రకాష్ రావు .బీ ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ గౌడ్. పట్టణ అధ్యక్షులు బావుండ్ల మధు. మాజీ ఎంపీటీసీలు శేఖర్ ముదిరాజ్. వెంకటయ్య. మాజీ ఉప సర్పంచ్ నరసింహ ముదిరాజ్ .భగత్ సింగ్. రమేష్ గౌడ్ రామకృష్ణ తిరుపతయ్య. మల్లేష్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# అంగరంగ వైభవంగా సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దశాబ్ది జెండా ఆవిష్కరణ

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్:12**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

శుక్రవారం సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యాలయం యందు సేవాలాల్ సేన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ధారావత్ సురేష్ నాయక్ అధ్యక్షతన సేవాలాల్ సేన దశాబ్ది జెండా ఆవిష్కరణ కార్యక్రమము అంగరంగ వైభవముగా జరిగింది సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు ధారావత్ ప్రేమ్ చంద్ నాయక్ చేతుల మీదగా జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు ఆంగోతు రాంబాబు నాయక్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ పాల్గొన్నారు వారు ఈ కార్యక్రమానికి ఉద్దేశించి మాట్లాడుతూ సామాజిక న్యాయం రాజ్యాధికారం సాధనే లక్ష్యంగా దశాబ్ద కాలంగా లంబాడి, బంజారాల మనుగడ సాధనకై పోరాడుతున్న సంఘం సేవాలాల్ సేన ఆనాడు సంత్ శ్రీ తపస్వి రామరావు మహారాజ్ చేతుల మీదగా ఆవిర్భావించి యుద్ధానికి సిద్ధం కండి అని చేతిలో ఆయుధం ఇచ్చి ఆశీర్వదించినటువంటి మహానీయుడి స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో లంబాడి ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై అక్రమాలపై అలుపెరుగని పోరాటం చేస్తూ నేటికీ పది సంవత్సరాలు కావస్తుంది ఈ దశాబ్ద కాలంలో లంబాడి గిరిజన హక్కుల సాధనకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై అనేక పోరాటాలు చేసి ఎన్నో హక్కులను సాధించుకుని ప్రతి బంజారా



బిడ్డల స్థితిగతుల గురించి సామాజిక ఆర్థిక రాజకీయ కోణంలో ఎప్పటికప్పుడు వారిని సమీకరించి ఓటు చైతన్యం రాజకీయ చైతన్యం పరచడంలో అలసట లేకుండా ముందడుగు వేసి ఎన్నో ఫలితాలను సాధించి జాతికి అంకితం చేయడం జరిగింది స్వతంత్రం వచ్చి నేటికి 79 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ అలాగే ఈ రాష్ట్రంలో ఎన్ని అగ్రకులాల ప్రభుత్వాలు మారినప్పటికీ అమాయక లంబాడి బంజారా గిరిజనుల భవిష్యత్తు స్థితిగతులు మారే పరిస్థితి కనబడటం లేదు అని ఈ దశాబ్ద కాలంలో చేసినటువంటి పోరాటా ఫలితం రేపటి రూపానికి మరో మార్గదర్శకంగా ఉండాలనే ఆలోచనతోటి ఈ రాష్ట్రంలో ఉన్నబడినటువంటి లంబాడి గిరిజన బిడ్డలను దృష్టిలో పెట్టుకొని సమర శంఖాన్ని పూరించాలనే సంకల్పంతోముందుకు కదులుతున్నాం అని అన్నారు అదేవిధంగా సేవాలాల్ సేన దశాబ్ది జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి డాక్టర్ గుగులోత్ శంకర్ నాయక్ వివిధ సంఘాలు %వాన్రూరా% రాష్ట్ర అధ్యక్షులు గూగులోత్ రాజేష్ నాయక్ ఏజెన్సీ పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు బానోతు లాల్ సింగ్ నాయక్ %వాన్రూరా% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు రమేష్ నాయక్ జగదంబ ప్రజా సేవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సేవల శ్రీశంకర్ సాదు బంజారా సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాలాజీ నాయక్ భారతీయ బోర్ బంజారా పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు దుర్గా ప్రసాద్ నాయక్ ఉద్యోగ సంఘ నాయకులు%a+ ఝఖీ% రమేష్ నాయక్ హత్తి రామ్ నాయక్ తదితర సంఘాలు వారి యొక్క పూర్తి మద్దతును ఈ కార్యక్రమానికి తెలియజేశారు వారికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమానికి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి సేవాలాల్ సేన ఉద్యమాభి వందనాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కాకార్యదర్ రేఖ్య నాయక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి నాయక్ టి టి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మంగీలాల్ నాయక్ గుగులోతు శ్రీను నాయక్ పూర్ణ చందర్ బానోతు శ్రీనివాస్ సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్ జిల్లా ఉపాధ్యక్షులు బోడ రమేష్ నాయక్ అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్ జిల్లా కార్యదర్శి బాదావత్ సురేష్ నాయక్ %వాన్రూరా% జిల్లా అధ్యక్షులు కేశవ నాయక్ ఏజెన్సీ పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షులు మాలోతు అశోక్ నాయక్ జానకిరామ్ నాయక్ మోహన్ నాయక్ పాల్వంచ మండల అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయక్ టేకులపల్లి మండల అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు

**జగిత్యాల సెప్టెంబర్ 12 జన సముద్రం జిల్లా స్టాఫర్**



జగిత్యాల రూరల్ మండలం చలిగల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 14 లక్షలతో నిర్మించనున్న సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి,ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 19 లక్షలతో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి,ఎమ్మార్వో వరంధన్,ఎంపీఓ రవి బాబు, ఎంఈఓ గంగాధర్, మాజీ జడ్పీటీసీ ఎల్లారెడ్డి,మాజీ ఏఎంసి ఛైర్మెన్ లు దామోదర్ రావు,నక్కల రవీందర్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ పెండెం రాములు,బాల ముకుందం,అబ్బూరి మల్లేశం,శ్రీనివాస్,మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ఆసిఫ్, పెరుమండ్లు, తిరుపతి, వెంకటేష్, గంగారెడ్డి, గంగాధర్, దుమాల రాజ్ కుమార్,ప్రిన్సిపాల్ లత దేవి,ఏ ఈ లు రాజమల్లయ్య, ధనుంజయ్, నాయకులు, ప్రజలు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# అహ్మద్ గూడ రెండు పడకల హౌసింగ్ సొసైటీ 29వ బ్లాక్ లో ముగిసిన నామినేషన్ల ఘట్టం..

- **బ్లాక్ లో 9 మంది సభ్యులే నామినేషన్ వేయడంతో , దాదాపుగా ఏకగ్రీవం అయ్యే అవకాశం...**
- **సొసైటీ నిబంధనలకు కట్టుబడి పని చేస్తాం: నూతన కమిటీ స్పష్టీకరణ**



**మేడ్చల్ జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 12**


మేడ్చల్ నియోజకవర్గం, అహ్మద్ గూడ రెండు పడకల హౌసింగ్ సొసైటీలో మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వారు నిర్వహిస్తున్న రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం ఫేస్ టు 29 బ్లాక్ లో అధికారులు, లబ్ధిదారుల సమక్షంలో 9 మందే సభ్యులు నామినేషన్ దాఖలు చేయడంతో, ఎన్నికలు దాదాపు పోటీ లేకుండా ఏకగ్రీవం కావచ్చు అని బ్లాక్ ప్రతినిధిలు తెలిపారు. సుల్తానా బేగం, బి.శాంతి, మంజుల, మసరత్ ఫాతిమా, జీ. విజయశ్రీ , ఎల్. స్వర్ణలత, వి. అంజమ్మ , డి. శిరీష , శివాని నామినే వేసిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో బ్లాక్ ప్రతినిధులు రుద్రాచారి , శ్యామ్ , కుమ్మరి రాజు, రమేష్ ,చిన్న , ఏసుదాస్, యూసఫ్, సలీం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ ప్రైమరీ స్కూల్ ను అంగన్వాడి కేంద్రాలకు అప్పగించాలి

- **సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు**

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.12) జనసముద్రం న్యూస్ భువనగిరి:-**

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రీ ప్రైమరీ శ్రీవిద్య స్కూళ్లను అంగన్వాడి కేంద్రాలకు అప్పగించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు.శుక్రవారం రోజున సిఐటియు ఆధ్వర్యంలో శ్రీ ప్రైమరీ శ్రీవిద్య స్కూళ్లను అంగన్వాడి కేంద్రాలకు అప్పగించాలని,ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని,రాష్ట్రవ్యాప్తంగా జరగబోయే ఆందోళనలో భాగంగా జిల్లా మహిళ శిశు సంక్షేమ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా ఉన్నదని,గత బిఆర్ఎస్ ప్రభుత్వం సమస్యల పరిష్కారం కోసం సమ్మెలు ఆందోళనలు చేస్తున్న



సందర్భంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేలు సమ్మె శిబిరాల వద్దకు వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అంగన్వాడి టీచర్లకు,ఆయాలకు వేతనాలు పెంచుతామని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని, అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి, సంవత్సరం పూర్తవుతున్న ఏ ఒక్క సమస్య కూడా పరిష్కారం చేయలేదని,అంగన్వాడీ టీచర్లు, ఆయాలు రిటైర్మెంట్ అయి సంవత్సరం కావస్తున్న రిటైర్మెంట్ బెనిఫిట్స్ డబ్బులు చెల్లించడం లేదని, అనేక సెంటర్లకు టీచర్లు ఆయాలు లేక ఇబ్బందులు జరుగుతున్నాయని, ఖాళీ పోస్టులు భర్తీ చేయడం లేదని,నూతన విద్యా విధానం పేరుతో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన దానిలో భాగంగా రాష్ట్రంలో ప్రీ ప్రైమరీ శ్రీవిద్య అనే పేరుతో స్కూల్లోని సెంటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని,ఈ సెంటర్లను అంగన్వాడి కేంద్రాలకే అప్పగించాలని, గ్రామాలలో పట్టణాలలో పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి నేర్పించడంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ప్రధానమైన పాత్ర ఉన్నదని,ప్రైవేటు స్కూలు పెరగడంతో ఇప్పటికే అంగన్వాడి స్కూల్ లలో పిల్లలు రాక ఇబ్బందులు జరుగుతున్నాయని, టీ ప్రైమరీ శ్రీవిద్య సెంటర్లు తీసుకురావడం వల్ల ఇంకా అంగన్వాడి సెంటర్లకు పిల్లలు ఎక్కడ ఉన్నారని,రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని,ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ను రద్దు చేయాలని,5 జి సిమ్ సౌకర్యం గల మొబైల్ ఫోన్లు ఇవ్వాలని చట్టపరమైన సౌకర్యాలు కల్పించాలని పెరుగుతున్న ధరలకు అనుకూలంగా వేతనాలు పెంచాలని,అధికారుల వేధింపులు ఆపాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి హెల్పర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిల్వేరు రామకుమారి పాల్గొన్నారు.

# లైబ్రరీ అనేది విలాసం కాదు, జీవిత అవసరాలలో ఒకటి

- **జగిత్యాల శాసన సభ్యులు సంజయ్ కుమార్**

**జగిత్యాల సెప్టెంబర్ 12 జన సముద్రం జిల్లా ప్రతినిధి**



జగిత్యాల పట్టణ 12వ వార్డు లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 20 లక్షల నిధులతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేసి, 11వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన లైబ్రరీ నీ ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన,డిఈ ఆనంద్,ఏఈ అనిల్, ధనుంజయ్,ఎంఈఓ చంద్రకల, మాజీ మున్సిపల్ ఛైర్మన్ గిరి నాగభూషణం,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,సీనియర్ నాయకులు బాలే శంకర్,మాజీ కౌన్సిలర్లు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ కేర్ వర్కర్లకు హెపటైటిస్ బి వాక్సినేషన్ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే

**జగిత్యాల సెప్టెంబర్ 12 జన సముద్రం జిల్లా ప్రతినిధి**



జగిత్యాల మాతా శిశు ఆసుపత్రిలో హెల్త్ కేర్ వర్కర్లకు హెపటైటిస్ బి వాక్సినేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొని వాక్సినేషన్ ను ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ ప్రమోద్,డిప్యూటీ డీఎంహెచ్ఓ శ్రీనివాస్,సుమన్ రావు,సూపరిండెంట్ డాక్టర్ కృష్ణమూర్తి,డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ సుమన్,ఆర్ యంఓ డా.గీతిక,హాస్పిటల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు టివి సూర్యం, డాక్టర్ మహేష్,డాక్టర్ శ్రీపతి, డాక్టర్ శ్రీకాంత్,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి..బొడ్డెమ్మ పండుగ ...

- **బతకమ్మ బిడ్డే బొడ్డెమ్మ**
- **బాలికల పండుగే బొడ్డెమ్మ**
- **ఘనంగా తెలంగాణలో బొడ్డెమ్మ సంబరాలు**

**జన సముద్రం న్యూస్, కోహెడ, సెప్టెంబర్ 12: (కోహెడ ప్రసాదరావు)**

తెలంగాణ ప్రాంతంలో బొడ్డెమ్మ పండుగకు ఒక విశిష్టమైన ప్రాధాన్యత ప్రాశస్తం ఉన్నది. బతకమ్మ పండుగకు ముందుగా బాలికలు ఆడుకొనే పండుగనే బొడ్డెమ్మ. తెలంగాణ ప్రాంతంలో మాత్రమే కనిపించే ఈ వేడుకలు అవి కూడా గ్రామీణ ప్రాంతంలోనే గోచరించడం ఒక ప్రత్యేకత. బతుకమ్మ బిడ్డగా బొడ్డెమ్మను కొలుస్తారు. భాద్రపద బహుళ సప్తమి రోజు నుండి మహాలయ అమావాస్య వరకు 9 రోజులపాటు బొడ్డెమ్మ పండుగ వేడుకలను జరుపకుంటారు. ఈ సంవత్సరం సెప్టెంబర్,13వ తేదీ శనివారం రోజున ప్రారంభమై 21వ తేదీ ఆదివారం రోజు వరకు ఈ వేడుకలు జరగనున్నాయి. చెక్క పీట పైన పుట్టమన్ను, చెరువు మట్టితో ఐదు సోపానాలుగా వలయాకారముగా పేర్చి, ఎర్రమన్నుతో అలికి బియ్యప్పిండి తో ముగ్గు లు వేసి పసుపు, కుంకుమలతో అలంకరిస్తారు. ఆపైన గౌరమ్మను పెట్టి పూలు ఉంచి పూజిస్తారు. సాయంత్రం వేళలో ఇంటి ముందర లేదా ముఖ్య కూడళ్ల వద్ద పెళ్లి కాని అమ్మాయిలు బాలికలు ఈ బొడ్డెమ్మ ను ఆటపాటలతో ఆడుకుంటారు. బతకమ్మ పాటల వలె ఉన్న బొడ్డెమ్మ పేరును జోడిస్తూ



వలయాకారముగా తిరుగుతూ శ్రావ్యంగా పాడుతూ ఆనందోత్సవాలతో గడుపుతారు. బొడ్డెమ్మ బొడ్డెమ్మ కోల్.... బిడ్డలందరే కోల్.... అంటూ శ్రావ్యంగా పాడుతారు.9వ రోజు బొడ్డెమ్మ ఆటలను యధావిధిగా ఆడి చెరువులో నిమజ్జనం చేసి ఆ తర్వాత బతుకమ్మని పేర్చుతారు. బతుకమ్మ వేడుకలు పెళ్లయిన మహిళలు జోరుగా సంబరంగా జరుపుకుంటూ ఉండగా, బొడ్డెమ్మ వేడుకలు బాలికలు జరుపు కోవడం ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. బొడ్డెమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్న బాలికలకు చక్కటి వరుడు లభిస్తాదన్నది గ్రామీణ ప్రగాఢ విశ్వాసం.

# కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలకు భరోసానిచ్చిన ఎమ్మెల్యే కుంభం

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.12) జనసముద్రం న్యూస్**



బీబీనగర్ మండల పరిధిలోని అన్నంపట్ల గ్రామంలో నిరుపేద కుటుంబాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు కసగోని కిషన్ గౌడ్,నీరుడి జంగయ్య ఇరువురు అనారోగ్యంతో ఇటీవల మరణించినందున వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ నేనున్నానని భరోసనిస్తూ ఒక్కో కుటుంబానికి రూ.30,000/- రూపాయల ఆర్థిక సాయం అందజేస్తూ వారి పిల్లల భవిష్యత్తుకు మేమున్నామని తెలియజేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బీబీనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు చింతల బాలకృష్ణ,మాజీ ఉపసర్పంచి కొండల్ రెడ్డి,భూపాల్ రెడ్డి,కృష్ణారెడ్డి,జయేందర్ యాదవ్,కృష్ణ గౌడ్,నీరుడి యాదగిరి,పర్వతం రమేష్,బింగి నారాయణ,నీరుడు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత వస్త్రాలపై జిఎస్టి ఎత్తివేయాలి- జిల్లా తొలి మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్

**జగిత్యాల సెప్టెంబర్ 12 జన సముద్రం జిల్లా ప్రతినిధి**



జగిత్యాల పట్టణంలో జడ్పీ తొలి జడ్పీ చైర్పర్సన్ నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ... జీఎస్టీ లో విప్లవత్మకమైన మార్పులు తెచ్చామంటూ గొప్పలు చెప్పుకుంటున్న కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కొత్త పనులతో సామాన్య ప్రజల నడ్డి విరుస్తు,ధనవంతులకు దోచిపెడుతున్నారని అన్నారు. దేశంలో వ్యవసాయం తర్వాత ఎక్కువమంది జీవనాధారంగా ఉన్న చేనేత దుస్తుల మరియు టెక్స్ టైల్ రంగంపై 12% నుంచి 18% జిఎస్టి వేయడం దారుణమని అన్నారు. చేనేత పై జిఎస్టి ఎత్తివేయాలని గత నెలలలోనే బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్రానికి లేఖ రాసారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో నేతన్న ల సంక్షేమానికి కేసీఆర్ నేతృత్వంలో ఎనలేని ప్రాధాన్యత ఇచ్చిందని అన్నారు. చేనేత మిత్ర పథకంతో ముడి సరుకులకు 50 సబ్సిడీ ఇవ్వడంతో వేలాది మంది కార్మికుల కుటుంబాలకు భీమాలతో ధీమా ఇచ్చిందని అన్నారు. చేనేత వస్త్రాలపై 18 శాతం జీఎస్టీ వీధించి మేకిన్ ఇండియాకు బిజెపి ప్రభుత్వం తూట్లు పొడిచిందని అన్నారు. చేనేత పై జిఎస్టి పెంపు ఆ రంగంపై ఆధారపడిన కార్మికుల జీవనోపాధికి దూరం చేయడం మే కాకుండా వారసత్వంగా వస్తున్న మన సంస్కృతిని మసకబార్చడమే అని అన్నారు. ఇప్పటికైనా కేంద్రం చేనేత పై జిఎస్టి వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వర్ రావు,చింతల గంగాధర్,అనురాధ,ప్రణయ్, మనోజ్ తదితరులు ఉన్నారు.

# రైతన్నల కోసం లారీ డ్రైవర్ కానిస్టేబుల్ అలీమ్ కు ఎస్పీ అభినందనలు..

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 12**



మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో రైతన్నల కోసం లారీ డ్రైవర్ గా మారిన కానిస్టేబుల్ అలిమ్ ను శాలువాతో సన్మానించి అభినందించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్ ఐపిఎస్ నిన్న యూరియా కోసం రైతులు కల్వలలో వేచిచూస్తున్నారు.., కేసముద్రం కు యూరియా లోడ్ తో వచ్చిన లారీ డ్రైవర్ మద్యం మత్తులో లారీ తోలే పరిస్థితిలో లేడు...! వెంటనే కేసముద్రం పోలీస్ స్టేషన్ కు చెందిన బ్లూకోట్ ఆఫీసర్, కానిస్టేబుల్ అలీమ్ పై అధికారులకు సమాచారం ఇచ్చి, తానే లారీడ్రైవర్ గా మారిపోయి కేసముద్రం నుండి, కల్వలలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ కు సకాలంలో యూరియాలోడ్ నీ చేర్చాడు. ఈ విషయం తెలుసుకున్న రైతులు మరియు అధికారులు కానిస్టేబుల్ అలీమ్ అభినందించారు. సకాలంలో యూరియా రైతులకు అందించాలనే మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ పడుతున్న తపన, కష్టం .. తనను కదిలించిందని, తన బాధ్యతగా బావించి అధికారుల అనుమతితో ఆ..పని చేసానని కానిస్టేబుల్ తెలిపారు. యదావిధిగా యూరియా పంపిణీ విధుల్లో ఉన్న కానిస్టేబుల్ అలీమ్ ను కల్వల గ్రామానికి వచ్చిన ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ గమనించి, అతనిని ప్రత్యేకంగా అభినందించారు. రైతులకోసం సమయస్ఫూర్తితో స్పందించిన తీరును ప్రశంసిస్తూ శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట ఎస్సై మురళి మరియు సిబ్బంది తదితరులు ఉన్నారు .

# ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో హరితహారం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 12**



మహబూబాబాద్ లో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు కళాశాల ప్రథమ సంవత్సరములో 301, ద్వితీయ సంవత్సరంలో 256 మొత్తం 557 అడ్మిషన్లు చేసిన సందర్భంగా కళాశాలలో ప్రిన్సిపల్ అధ్యాపక అధ్యాపకేతర బృందం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాలలో వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ పొక్కుల సదానందం మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో సకల సౌకర్యాలు, నిష్ణాతులైన అధ్యాపక బృందం పనిచేస్తున్నారని, కమిషనర్ అనేక సంస్కరణలు చేస్తున్నారని అన్ని కళాశాలలకు కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారని, ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ ద్వారా విద్యార్థులకు డిజిటల్ తరగతులను నిర్వహిస్తున్నామని, ప్రభుత్వ కళాశాలలో చదివిన విద్యార్థులకు ఎంసెట్లో ఉచితంగా చదువుకునే అవకాశాన్ని ప్రభుత్వం కనిపిస్తున్నదని ప్రజా భాగస్వామ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరడానికి విద్యార్థులు మక్కువ చూపుతున్నారని ఆయన అన్నారు. కళాశాలలో 557 అడ్మిషన్లు అయిన సందర్భంగా ఇంటర్మీడియట్ విద్యాధికారి మదర్ గౌడ్ ప్రిన్సిపల్ మరియు అధ్యాపక బృందాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సాదిక్ అలీ, పర్వీన్ బేగం, చొప్పరి శ్రీనివాస్, రవికిరణ్, రియాజ్, సురేందర్, కిరణ్ కుమార్, శ్రీను, నవీన్ కుమార్, స్వాతి, సరిత, స్వరూప, సృజన, స్వాతిరాణి, భాగ్యలక్ష్మి, లక్ష్మి ,రవి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మ మరియు దసరా పండగలు ఘనంగా నిర్వహించాలి...

- **వర్షాలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలి, నష్టాన్ని అంచనా వేయాలి**
- **అధికారుల రివ్యూ మీటింగ్ లో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 12**



రాబోయే సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలను హుజురాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హుజురాబాద్ లోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన రివ్యూ మీటింగ్ లో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ఆడపడుచులకు పూల పండుగ అయిన సద్దుల బతుకమ్మ నాడు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు దగ్గర ఉండి పనులను పర్యవేక్షించి పండుగ ఘనంగా జరిగేలా చూడాలని అన్నారు. బతుకమ్మ కేంద్రాల వద్ద మహిళలు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. కనీ విని ఎరుగని రీతిలో దసరా పండుగ నిర్వహించాలని అన్నారు. అలాగే పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని, అర్హులైన వారందరికీ నిష్పక్షపాతంగా కేటాయింపులు జరగాలని అన్నారు. హుజురాబాద్ లో విపరీతంగా కోతుల బెడద ఉందని, గతంలో కోతుల వల్ల చాలామంది ఇబ్బందులకు గురైన సంఘటనలతో పాటు ఒక వ్యక్తి మరణించిన విషయాన్ని కూడా గుర్తు చేశారు. కోతుల బెడదను నివారించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని అన్నారు. గురువారం రాత్రి కురిసిన వర్షాలతో జరిగిన విపత్తులో ఆస్తి నష్టాన్ని అంచనా వేయాలని అధికారులను సూచించారు. వర్షాల వల్ల ఇబ్బందులను ఎదుర్కొన్న కుటుంబాల వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలన్నారు. మళ్ళీ వర్షాలు పడే అవకాశం ఉందని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి ప్రకృతి విపత్తునైనా ఎదుర్కొనేలా కార్యాచరణ రూపొందించాలని , లోతట్టు ప్రాంతాలలో అధికారులు నిత్యం పర్యవేక్షణ జరపాలని అన్నారు. వర్షాలపై ఎప్పటికప్పుడు తనకు సమాచారం అందించాలని అన్నారు. ప్రజలకు ఎలాంటి హాని కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదేనని అన్నారు. రివ్యూ మీటింగ్ లో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య తో పాటు అధికారులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా వ్యాపారాలు చేసుకోవాలి:

- **మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి.**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 12**



మహబూబాబాద్ టౌన్ పరిధిలోని నర్సంపేట బైపాస్ జంక్షన్లో వ్యాపారం చేస్తున్న షాపు యజమానులతో మరియు రోడ్డుకు ఇరుప్రక్కల పుట్‌పాత్‌లపై వ్యాపారాలు నిర్వహిస్తున్న వారి దగ్గరకు వెళ్ళి ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగించకుండా తమ తమ వ్యాపారాలు నిర్వహించుకోవాలని తెలిపినారు, నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లో రోడ్డు ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నారని, అస్తవ్యస్తంగా వెహికల్స్ పార్కింగ్ చేస్తున్నారని ప్రజారవాణాకు మరియు ట్రాఫిక్‌కు ( ట్రాఫిక్) ఇబ్బంది కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలియపరచినారు.

# దశదిన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 12**



నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం చెర్కూరు గ్రామానికి చెందిన ఉప్పల నరసింహస్వామి తండ్రి వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు ఈరోజు మండల కేంద్రంలో ఆకృతి గార్డెన్లో ఏర్పాటుచేసిన ఉప్పల లక్ష్మయ్య గారి దశదిన కార్యక్రమం లో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ గారు పాల్గొని చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ ఆనంద్ కుమార్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్ మాజీ ఎంపీటీసీ నిరంజన్ యూత్ వింగ్ అధ్యక్షులు యాదగిరి యువ నాయకులు పోలే అశోక్ జంగిలి ఆనంద్ మాజీ సర్పంచ్ శంకర్ నాయక్ మాజీ వార్డ్ మెంబర్ ప్రసాద. శ్రీనివాసులు సత్యం మైసయ్య రమేష్ గౌడ్ కొండల్ కొండల్ రెడ్డి మరియు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా బిక్కుమాండ్ల శ్రీనివాసులు

**వెల్దండ,సెప్టెంబర్,13(జనసముద్రం న్యూస్)**



దసరా శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా బిక్కుమాండ్ల శ్రీనివాసులు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం వెల్దండ మండల కేంద్రంలోని బుధవార్ పేట ఆంజనేయ స్వామి దేవాల యంలో మండల ఆర్యవైశ్య సంఘం సమా వేశం నిర్వహించారు.ముఖ్య అతిథులుగా నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ సమక్షంలో నూతన ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా పాలాది సంతోష్ కోశాధికారి జూలూరు సైదులు లను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ మాట్లాడుతూ శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వ హించాలని పేర్కొన్నారు.అనంతరం నూతన కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.మండల అధ్యక్షులు అంజ నేయులు,పూరి వజ్రాలింగం,మిరియాల రాజయ్య,,శివ ,జూలూరి కుమారస్వామి కృష్ణ,జూలూరు బాలస్వామి జగదీశ్వర్,బికుమాండ్ల రాజు అనిల్ , పసుపుల రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద కరంగా ఉన్నటువంటి 33 కె.వి

- **విద్యుత్ లైన్ ను తొలగిస్తున్న పనులను పరిశీలిస్తున్న పిసిసి ప్రధాన కార్యదర్శిపోత్నక్, ఇరపాక నరసింహ**

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**



భువనగిరి పట్టణ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీలోని 10,26 వ వార్డులలోని నివాస గృహాల పై గుండా ప్రమాద కరంగా ఉన్నటువంటి 33 కె.వివిద్యుత్ లైన్ ను అధికారుల దృష్టికి తీసుకెళ్లి అట్టి ప్రమాద కరమైన విద్యుత్ లైన్ ను తీసివేయుటకు అనేక మార్లు ప్రయత్నం చేస్తే ఇప్పుడు ప్రజల ప్రాణాలను కాపాడుట కొరకు సాధించామని గతంలో కూడా 16 సంవత్సరాల అమ్మాయి ప్రమాదానికి గురై ప్రాణాపాయ స్థితి నుండి బయట పడిందని ప్రజలు కూడా ప్రతి నిత్యం ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని చాలా సంవత్సరాలు జీవించారని ఇప్పుడు ప్రజలందరికీ సంతోష్ మై భయాన్ని వీడారని ప్రమాదాలు జరిగిన వెంటనే అధికారులు కూడా సత్వరమే స్పందించి ప్రమాదాలను నివారించారని ప్రత్యేకంగా ఎమ్మెల్యేకుంభం అనిల్ కుమార్ రెడ్డి , విద్యుత్ ఎస్సీ డి ఈ ఏ డి ఏఇ ధన్యవాదాలు తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో కాలనీ వాసులు బింగి నరేష్, సామ మధుసూదన్ రెడ్డి, సుధాకర్రెడ్డి, ఉదరి నరేష్, సాయి, వెంకటేశం తదితరులు పాల్గొన్నారులి

# ప్రజల భద్రత కోసం కొత్త సిమెంట్ స్తంభాలు

- **కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి**

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.12) జనసముద్రం న్యూస్**



మల్లాపూర్ డివిజన్ పరిధిలోని భవాని నగర్ కాలనీ కామన్ నుండి శివ హోటల్ ప్రధాన రహదారి వరకు పాతబడిన,రస్టెడ్ వీధి దీపాల స్తంభాలను తొలగించి,స్థానంలో సరికొత్త సిమెంట్ స్తంభాలను ఏర్పాటు చేశారు.ఈ పనులను జీహెచ్ఎంసీ ఎలక్ట్రికల్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టగా,ఎలక్ట్రికల్ డిఈ రవీందర్‌తో కలిసి స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల భద్రత దృష్ట్యా పాత,బలహీనమైన స్తంభాలను తొలగించి సిమెంట్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నాము.త్వరలో వీధి దీపాల మెరుగుదలతో పాటు మరిన్ని అభివృద్ధి పనులు చేపడతాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫైళ్ల ప్రవీణ్ కుమార్,దుర్మిట్ట దయాకర్ రెడ్డి,భూమండ్ల శ్రీశైలం,మెండ రఘు,రాపోలు శ్రీనివాస్,ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# పీఎం మోడీ జన్మదినంగాదేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న "సేవాపక్షం" కార్యక్రమం విజయవంతం చేయండి...

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**




భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి గాంధీ లాల్ బహదూర్ శాస్త్రి జయంతిఅక్టోబర్ 2 వ తారీకు వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న "సేవాపక్షం" కార్యక్రమంలో భాగంగా నేడు భువనగిరి పట్టణ సేవ పక్షం కన్వీనర్ కొల్లోజు శ్రావణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో కార్యాలయంలో పట్టణ కార్యశాల నిర్వహించడం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సేవాపక్షం కో కన్వీనర్ మాధురి చంద్ర మాట్లాడుతు ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ స్వచ్ఛ భారత్, రక్తదాన శిబిరం, పేదలకు, వికలాంగులకు సహకరించడం వంటి తదితర సేవా కార్యక్రమాలు చేపట్టి "సేవాపక్షం" విజయవంతం చేసేందుకు చేపట్టవలసిన కార్యాచరణను గురించి సమావేశంలో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు రత్నపురం మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో సేవా పక్ష కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సేవా పక్షం కో కన్వీనర్ లు ఇండ్ల సత్యవతి కొలిచెలిమ మల్లికార్జున్ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ్ మరియు సీనియర్ నాయకులు పాదరాజు ఉమా శంకర్రావు, మంగు నర్సింహ్మా రావు, ఉడుత భాస్కర్, కానుకుంట్ల రమేష్ ,,కట్టమోజు ఉషా కిరణ్, తెల్చూరి శివ లింగం, తాడూరి రాజ్ కుమార్, రావుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఎర్రజెండా ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే సురవరం కి ఇచ్చే నిజమైన నివాళి: కూనంనేని

- సురవరం జీవితం నేటి తరం రాజకీయ నాయకులకు ఆదర్శం : ఎంపీ చామల

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
ఎర్రజెండా ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడమే కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనమనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం సిపిఐ యాదాద్రి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి నల్లగొండ పార్లమెంటు సభ్యులు అమరజీవి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ జరిగింది. జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ ఎంపి, ఎమ్మెల్యేలు బిఆర్ఎస్, సిపిఎం, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ, బహుజన సమాజ్ పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ దేశ ప్రధాని మోడీ, కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షాలకు ఎరుపంటే భయం పట్టుకుందని అన్నారు. దేశంలో కమ్యూనిస్టులు లేకుండా చేయడానికి కగార్ పేరిట మావోయిస్టులను హతమారుస్తున్నారని మండిపడ్డారు. మార్చి 26 నాటికి మావోయిస్టులు లేకుండా చేస్తామని మోడీ, అమిత్ షాలకు శబదం పన్ని సైన్యాన్ని ఉపయోగించి మావోయిస్టులను ఎన్కౌంటర్ చేస్తున్నారని మండిపడ్డారు. న్యాయం, ధర్మం గెలుస్తుందా? మోడీ అరాచకం గెలుస్తుందో చూద్దామని సవాల్ చేశారు. ఎర్ర జెండాను కాపాడుకుంటే ఆ ఎర్ర జెండా నే మనల్ని కాపాడుతుందని అదే మానవాళిని ముందుకు నడిపిస్తుందని అన్నారు. ప్రపంచంలో ఎర్రజెండా లేని దేశం లేదని మానవాళి ఉన్నంతవరకు కమ్యూనిజం ఉంటుందని అన్నారు. పేదవాడికి సహాయం చేయడానికి హక్కులు సాధించి పెట్టడానికి పేదలకు జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడేది కేవలం ఎర్రజెండా మాత్రమేనని పేర్కొన్నారు. ఉద్యమాల జిల్లా కమ్యూనిస్టుల ఖిల్లా నల్లగొండ ఉమ్మడి జిల్లాలో ఎర్రజెండాకు పూర్వం తీసుకురావడానికి పార్టీ శ్రేణులు రాజీలేని సమరశీల ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బాల్యం నుంచి తుది శ్వాస వరకు మంచి కమ్యూనిస్టుగా విలువలతో కూడిన జీవితాన్ని గడిపిన మాజీ పార్లమెంటు సభ్యులు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి జీవితం నేటి తరం రాజకీయ నాయకులకు ఆదర్శప్రాయంగా ఉంటుందని అన్నారు. వారి రాజకీయ జీవితం కొత్త తరం రాజకీయ నాయకులకు ఒక పాఠంలాంటిదని అన్నారు. పార్లమెంటు లేబర్ స్టాండింగ్ ఒక కమిటీ సభ్యులుగా ఉండి దేశంలో ఏ పేదవాడు ఆకలితో అలమటించవద్దని జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తీసుకురావడంలో క్రియాశీలక పాత్ర పోషించారని కొనియాడారు. సిపిఐ జాతీయ



ప్రధాన కార్యదర్శిగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కీలక భూమిక పోషించారని గుర్తు చేశారు. రెండు మార్లు పార్లమెంటు సభ్యుడుగా గెలిచి భవిష్యత్తు తరాల కోసం అనేక ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలకు పునాదులు వేసిన సురవరం సుధాకర్ రెడ్డిని స్ఫూర్తిగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో ముందుకు వెళుతున్నానని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసుకోవడమే మనం సురవరం సుధాకర్ రెడ్డికి అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ పేద ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన సురవరం సుధాకర్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనం అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో నలగొండ పార్లమెంటు నుంచి గెలుపొందిన సురవరం సుధాకర్ రెడ్డి కి కేంద్ర మంత్రి పదవిలో అవకాశం వచ్చినప్పటికీ తనకు ఆ మంత్రి పదవి వద్దని దేశంలో ఆకలి చావులతో పేదలు చనిపోకుండా ఉండటానికి వంద రోజులు ఉపాధి కల్పించే జాతీయ ఉపాధి హామీ పథకం తీసుకొచ్చిన పేదల పక్షపాతి సురవరం అని కొనియాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా సమస్యలతో పాటు దేశ సమస్యలపై ప్రజల గొంతుకగా పార్లమెంటులో పోరాడిన యోధుడు సురవరం మరణం దేశానికి తీరని లోటుగా పేర్కొన్నారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ఏడు దశాబ్దాల పాటు కమ్యూనిస్టు విలువలతో కూడిన రాజకీయ జీవితాన్ని గడిపిన సురవరం సుధాకర్ రెడ్డి జీవితం నేటి తరం రాజకీయ నాయకులకు ఆదర్శప్రాయమన్నారు. తుది శ్వాస వరకు పేద ప్రజల కోసమే సురవరం జీవించారని, చనిపోయిన తర్వాత కూడ భౌతిక కాయాన్ని భావితరం వైద్యుల పరిశోధన కోసం అప్పగించుకొని ప్రజల కోసమే జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. పాలమూరు జిల్లాలో ఆకలి కేకలతో చనిపోతున్న గెలిపించి కరువు యాత్ర నిర్వహించారని, నల్లగొండ జిల్లాలో పీడిత ప్రాంతాల్లో తాగు తాగునీరు కోసం పాదయాత్ర చేశారని, రాజ్యం జరిపిన ఎన్కౌంటర్లకు వ్యతిరేకంగా పౌర హక్కుల రక్షణ కోసం ఉద్యమాలు చేశారని అన్నారు ఆర్థిక అసమానతలు లేని నూతన సమాజం కోసం సురవరం సుధాకర్ రెడ్డి కొనసాగించిన ఉద్యమాలను ముందుకు తీసుకువెళ్లడమే మనం అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యమాల పుట్టినిల్లు కమ్యూనిస్టు పార్టీ కి జాతీయ ప్రధాన కార్యదర్శిగా సారథ్యం వహించిన సురవరం సుధాకర్ రెడ్డి దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకొని ప్రజల గుండెల్లో ఎప్పటికీ చిరస్మరణీయుడుగా



ఉంటారని అన్నారు. దేశంలో అనేక ప్రజా ఉద్యమాలను నిర్వహించిన పోరాట యోధుడిగా, విశాలాంధ్ర విజ్ఞాన సమితికి అధ్యక్షుడిగా, పార్లమెంటు సభ్యులుగా ప్రజల కొరకు తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నతుడు అని కొనియాడారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామ్యేల్ మాట్లాడుతూ ప్రధాని మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలు ఎర్రజెండాను ఏమి చేయలేరని అన్నారు. పేదవాడి ఆకలి తీర్చడానికి ఎర్ర జెండా పుట్టిందన్నారు. ఆకలి దోపిడి ఉన్నంత వరకు ఎర్రజెండా ఉంటుందన్నారు. కగార్ ఆపరేషన్ పేరిట కమ్యూనిస్టులను అంతం చేయాలని మోడీ చూస్తున్నారని మండిపడ్డారు. దొంగ ఓట్లతో గద్దెనెక్కిన మోడీకి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధమయ్యారని అన్నారు తాడిత పీడిత కార్మిక కర్షకుల బాక్సింగ్ సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన సురవరం సుధాకర్ రెడ్డి దేశ చరిత్రలో చిరస్మరణీయుడుగా ఉంటారని పేర్కొన్నారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ భారత పార్లమెంటు తరపున యూఎన్ ఓ సమావేశాలకు సువరం సుధాకర్ రెడ్డి హాజరవ్వడం గర్వకారణం అన్నారు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించాలని దేశవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహించి జైలు జీవితం గడిపిన చరిత్ర సురవరంకు ఉందన్నారు. జాతీయ ఉపాధి హామీ చట్టం సమాచార హక్కు చట్టం తీసుకురావడంలో సురవరం సుధాకర్ రెడ్డి కీలక భూమిక పోషించారని వివరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి రాచకొండ జనార్ధన్, బీఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోదా శ్రీరాములు తదితరులు ప్రసంగించారు, ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అవైస్ చిస్తి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు బోలగాని సత్యనారాయణ, చేడే చంద్రయ్య, ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ ఇమ్రాన్, కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, బచ్చనగోని గాలయ్య, బోడ సుదర్శన్, ఉప్పల ముత్యాలు, కుసుమని హరిచంద్ర, ఏశాల అశోక్, పల్లె శేఖర్ రెడ్డి, చిగుర్ల లింగం, పెరబోయిన మహేందర్, సిపిఐ సీనియర్ నాయకులు పాశికంటి లక్ష్మినర్సయ్య, రేగు సిద్దయ్య, కట్కూరి రాంగోపాల్ రెడ్డి, పుట్ట రమేష్, దాసరి లక్ష్మయ్య, గనబోయిన వెంకటేష్, చింతల మల్లేష్ బద్ద%శీ% వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల సెప్టెంబర్ 20 తారీకున జరిగే బీసీ హక్కుల శంఖారావం విజయవంతం చేద్దాం కొమ్ము శ్రీనివాస్ యాదవ్

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 12**



బీసీ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు ఈరోజు వంగూరు మండలం ఉల్పర గ్రామం. మిట్టసడ గోడు గ్రామం. పోతిరెడ్డిపల్లి గ్రామలలో ఈనెల 20 తారీకున జరిగే బీసీ హక్కుల శంకరము సభను విజయవంతం చేయాలని. బీసీలు వెనుకబడిన వర్గాలు. పెద్ద మొత్తంలో తరలివచ్చి తమ హక్కులకై పోరాటం చేయాలని కోరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం బీసీలకు రకరకాల హామీలు ఇచ్చి మోసం చేసింది . వంగూరు మాజీ వైస్ ఎంపీపీ సురేష్ యాదవ్ గారు మాట్లాడుతూ చట్ట ప్రకారం నలభై రెండు శాతం బీసీలకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి. ఎంబీసీలకు సపరేట్ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని చెప్పి మోసం చేసింది అన్నారు. మిట్టసడగుడు మాజీ సర్పంచ్ తిరుపతయ్య గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న ముఖ్యమంత్రి చేతిలో ఉన్న కార్పొరేషన్ చైర్మన్ పదవులలో 42 శాతం బీసీలకు కేటాయించాలని అన్నారు. ఉల్పర నరసింహ గౌడ్ మరియు రేణు యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ కాంటాక్ట్ లలో బీసీలకు 42 శాతం ఇస్తామని ఇప్పటివరకు ఒక్క కాంట్రాక్టు కూడా బీసీలకు ఇవ్వలేదు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మన తెలంగాణ బీసీ మహాసభ అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్ గారు. వంగూరు మండలం మాజీ వైస్ ఎంపీపీ సురేష్ యాదవ్ గారు. మిట్టసదగోదు మాజీ సర్పంచ్ తిరుపతయ్య గారు. చంద్రయ్య ముదిరాజ్ గారు. నరసింహ గౌడ్ గారు.రేణు యాదవ్ గారు. చిన్నయ్య గారు. పర్వతాలు గారు. జంగయ్య గారు . భరత్ గారు నరేష్ గారు తదితరులు పాల్గొన్నారు

# బిజెపి,బిఆర్ఎస్ తోడుదొంగలే...

- ఎంపీగా గెలిస్తే షుగర్ ఫ్యాక్టరీ కట్టిస్తా అని అన్నా ధర్మపురి అరవింద్ ఎక్కడ..?
- షుగర్ ఫ్యాక్టరీలు తెరవడానికి ప్రణాళిక సిద్ధం చేసింది కాంగ్రెస్ పార్టీ..
- ముత్యంపేట్ షుగర్ ఫ్యాక్టరీకి 175 కోట్ల బకాయిలు కట్టినది కాంగ్రెస్ ప్రభుత్వం..
- అవగాహన లేకుండా మాట్లాడి జిల్లా అధ్యక్ష పదవిని నవ్వుల పాలు చేయకు యాదగిరి బాబు..
- రాష్ట్ర కిసాన్ సెల్ జాయిన్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి...



**కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 12**
మెట్ పల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పీసీసీ డెలిగెట్ కల్వకుంట్ల సుజిత్ రావు ఆదేశాలతో మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అధ్యక్షతన రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ సత్యం రెడ్డి తన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...నిన్న జరిగిన బీజేపీ మీడియా సమావేశంలో యాదగిరి బాబు మాట్లాడిన మాటలన్నీ వట్టి మాటలేనని,మొదటిసారి ఎంపీగా గెలిస్తే షుగర్ ఫ్యాక్టరీ కట్టిస్తా అని అన్నా ధర్మపురి అరవింద్ ఎక్కడ అని ప్రశ్నించారు.తిరిగి మరో మారు ఎన్నికల స్టంట్ గా షుగర్ ఫ్యాక్టరీ తెరపైకి తెచ్చి రైతులను మోసం చేసి ఎంపీగా గెలిచిన అరవింద్ షుగర్ ఫ్యాక్టరీ పట్టించుకోలేదని అన్నారు. అప్పటి పాదయాత్రలో భాగంగా రేవంత్ రెడ్డి షుగర్ ఫ్యాక్టరీ వద్ద బస చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి ప్రభుత్వం ఏర్పడగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి షుగర్ ఫ్యాక్టరీలు తెరవడానికి ప్రణాళిక సిద్ధం చేసి దానికి ఒక కమిటీని నియమించి ఏకకాలంలో ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ తెరిపించడానికి పది సంవత్సరాలుగా ఉన్న బకాయిలలో 175 కోట్ల బకాయిలు చెల్లించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఉద్ఘాటించారు. అసలు షుగర్ ఫ్యాక్టరీ గురించి ఎటువంటి అవగాహన లేకుండా మాట్లాడి జిల్లా అధ్యక్ష పదవికి యాదగిరి బాబును రైతులు, ప్రజల ముందు నవ్వుల పాలు కావద్దని వాకిటి సత్యం రెడ్డి హితవు పలికారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించే విషయంలో మాట ఇచ్చి ప్రజలను మోసం చేసిందని బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిన విషయం రైతులు మర్చిపోలేదని,రైతులపై టిఆర్ఎస్ ప్రభుత్వం మోపిన కేసులను సైతం రైతులు మర్చిపోలేదన్నారు.అంతేకాకుండా ఖచ్చితంగా నన్ను భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ నియోజకవర్గ ఎంపీగా నన్ను గెలిపిస్తే నేను షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానని ప్రభుత్వాన్ని ఒప్పించి తెరిపించకపోతే నా సొంత డబ్బులతో షుగర్ ఫ్యాక్టరీని నేనే కట్టిస్తానని ఎంపి అరవింద్ చేసిన వాగ్దానం చేసిన మాట నిజం కాదా అని ఎద్దేవా చేశారు.బిఆర్ఎస్ పార్టీ,బిజెపి పార్టీ రెండు పార్టీలు ప్రజల్ని మోసం చేస్తేనే గుణపాఠంగా రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చారని,ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం మాటమీద నిలబడ్డదని దానిని ఓరువలేని తనంతో కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే కార్యక్రమాల్ని మానుకోవాలని హితువు పలుకారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ప్రజల పక్షాన,ప్రజల కొరకు పని చేస్తుందని త్వరలోనే షుగర్ ఫ్యాక్టరీని తెరిపించుకొని రైతుల కళ్ళల్లో ఆనందం చూసే దిశగా ప్రభుత్వం అడుగులేస్తుందని మీరెన్ని అబద్ధపు మోసపూరిత మాటలు చెప్పిన ప్రజలు నమ్మే స్థితిలో లేరని రైతులెప్పుడూ కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని అన్నారు.ఈ సమావేశంలో మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోదీన్ పాషా,రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,కాంగ్రెస్ నాయకులు కల్లెడ గంగాధర్,సింగరపు అశోక్,శంకర్,గణేష్,కోరే రాజ్ కుమార్, శ్రీలోక్,రంజిత్, అన్వర్ సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎకో క్లబ్ మిషన్ లైఫ్ కార్యక్రమంలో భాగంగా ఏక్ పెడ్ మాకేనామ్ 2.0 కార్యక్రమం.

**జనసముద్రం న్యూస్ 11 సెప్టెంబర్ 2025.**
ఎల్కతుర్తి ఎల్కదుర్తి మండలం సెంట్ థామస్ ఆల్టిట్యూడ్ హైస్కూల్లోఅన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మోడల్ స్కూల్స్ ప్రిన్సిపాల్, కేజీబీ స్పెషల్ ఆఫీసర్స్ , రెసిడెన్షియల్ పాఠశాలల,ప్రైవేట్ పాఠశాలల ప్రిన్సిపల్ ఎకో క్లబ్ మిషన్ లైఫ్ కార్యక్రమంలో భాగంగా ...ఏక్ పెడ్ మాకేనామ్ 2.0 కార్యక్రమం అన్ని పాఠశాలల్లో నిర్వహించవలసి ఉంటుంది. దీనికి సంబంధించిన ఫోటోలు తదితర సమాచారం ఎకో క్లబ్ పోర్టల్ లో నమోదు చేయవలసి ఉంటుంది. నమోదు చేయవలసిన అంశాలు రెండు రకాలు. 1.ఏక్



పెడ్ మాకే నామ్ కు సంబంధించి ప్రతి విద్యార్థి వారి తల్లితో కలిసి జియో టాగ్ ఫోటో తీసి అప్లోడ్ చేయడం.. ఏక్ పేడ్ మాకే నామ్ విద్యార్థి ఫోటో అప్లోడ్ చేసే విధానం ... browse ..ecoclubs.education.gov.in. %ఈ వెబ్సైట్లోకి వెళ్లిన తర్వాత మనకు జాయిన్ మూమెంట్ హెగ్డే మా కి నామ్ 2.0 పార్టిసిపేషన్ ఫామ్ కనబడుతుంది. అక్కడ విద్యార్థి పేరు, తల్లి పేరు, తండ్రి పేరు, తరగతి, వయస్సు, జెండర్, పాఠశాల యుడైస్ కోడ్ ఎంటర్ చేసి అక్కడ మనం ఫోటోను అప్లోడ్ చేయవలసి ఉంటుంది. ఇందుకుగాను ముందుగానే జియో టాగ్డ్ ఫోటోను కంప్యూటర్లో గాని, ఫోన్ గ్యాలరీలో గాని సిద్ధంగా ఉంచుకోవాలి. అప్లోడ్ చేసిన తర్వాత అక్కడ ఉన్న చిన్న బాక్స్ లో క్లిక్ చేసి తర్వాత సబ్మిట్ బటన్ నొక్కాలి. అప్పుడు మనకు సర్టిఫికేట్ డౌన్లోడ్ ఆప్షన్ వస్తుంది. అప్పుడు విద్యార్థి పేరుతో ఉన్న సర్టిఫికేట్ డౌన్లోడ్ చేసుకోవాలి. ఇట్లా ప్రతి విద్యార్థికి సంబంధించిన సర్టిఫికెట్ను ప్రధానోపాధ్యాయులు డౌన్లోడ్ చేసుకోవాలి. పాఠశాల ఆవరణలో ఉన్న మొక్కల దగ్గర గాని లేదా పాఠశాల సమీపంలో గాని, వారి ఇంటిదగ్గర ఉన్న మొక్కల దగ్గర గాని విద్యార్థులు వారి తల్లితో కలిసి ఫోటో దిగి అప్లోడ్ చేయవలసి ఉంటుంది తెలియ చేశారు.

# మిలాద్ ఉన్ నబి పండుగ ప్రశాంతంగా జరుపుకోవాలి - ఘట్కేసర్ సీఐ బాలస్వామి

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.12) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-**
మిలాద్ ఉన్ నబీ పండుగ ప్రశాంతంగా జరుపుకోవాలని ఘట్కేసర్ సీఐ బాలస్వామి తెలిపారు.రానున్న మిలాద్ ఉన్ నబి పండగ సందర్భంగా ఘట్కేసర్ పోలీసు అన్ని మతాల పెద్దలతో ఘట్కేసర్ పోలీస్ స్టేషన్లో పీస్ కమిటీ సమావేశం నిర్వహించినారు.అన్ని కుల మతాల పెద్దలు దాదాపు 60 మంది హాజరైనారు.వారికి సామరస్య వాతావరణంలో అనుకూల



పరిస్థితులలో రానున్న మిలాద్ ఉన్ నబి పండగ సెలబ్రేట్ చేసుకోగలరని పలు సూచనలను ఇచ్చారు.మిలాన్ ఉన్ నబి పండుగ అందరూ ప్రశాంతంగా జరుపుకోవాలని ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పండుగ సెలబ్రేషన్



చేసుకోవాలని అన్నారు.పండుగ వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైన సంప్రదించాలని సిఐ బాలస్వామి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై లు ప్రభాకర్ రెడ్డి, శేఖర్, రాఘవేందర్, హీన, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నాగిరెడ్డిపల్లి గ్రామంలో వరద నీటి ప్రవాహాన్ని పరిశీలించిన జడ్పీ సీఈవో శోభారాణి, ఎంపీడీవో

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**



భువనగిరి మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో వరద నీటి ప్రవాహాన్ని పరిశీలించిన జడ్పీ సీఈవో శోభారాణి, ఎంపీడీవో శ్రీనివాస తో కలిసి పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లు రైల్వే స్టేషన్ వద్ద పరిస్థితిలను పరిశీలించారు. సంబంధిత వివరాలను పంచాయతీ కార్యదర్శి పద్మారెడ్డిని అడిగి తెలుసుకున్నారు.

# నూతన రియా పెయింట్స్ ప్రారంభోత్సవం

- పాల్గొన్న మైనార్టీ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.12) జనసముద్రం న్యూస్**



భువనగిరి పట్టణంలో స్థానిక జగదేపూర్ చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన రియా పెయింట్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న యాదాద్రి భువనగిరి జిల్లా మైనార్టీ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ ఇంతియాజ్.ఈ సందర్భంగా ప్రారంభోత్సవంలో యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు నూతన షాపును ఆదరించాలని,అదేవిధంగా నాణ్యమైన పెయింట్ ని అందించి ప్రజల మన్ననలు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో షాపు యజమానులు విశాల్ కుమార్ పాండే,మహ్మద్ భాయ్,రమేష్ నాయక్,రియా పాండే,శారద పాండే,శానూర్,ఇస్తియాక్,అశోక్,శ్రీనివాస్,వసీం తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు కాంగ్రెస్ పార్టీలోచేరి ఎమ్మెల్యే పదవి పోతుందనే భయంతో నేను బిఆర్ఎస్ పార్టీనే అనిచెప్పడం సిగ్గుచేటు డివిజన్ బిఆర్ఎస్ లీడర్స్ రావులపల్లి, మానె.

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 12
బ్యూరో చీఫ్ భద్రాద్రి కొత్తగూడెం

కాంగ్రెస్ పార్టీలో చేరి పదవి పోతుందని భయంతో నేను బిఆర్ఎస్ పార్టీ ఏ అని చెప్పడం సిగ్గుచేటు బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం రద్దు కాలేదు. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకోలేదు, కానీ పొదెం వీరయ్య తో కలిసి నడుస్తా అంటే అర్థం ఏమిటో తెలియక ఎన్నుకున్న ప్రజలు కూడా అయోమయానికి గురవుతున్నారని వారు తెలిపారు.

బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ వద్దకు ఎమ్మెల్యేను సాదరంగా ఆహ్వానిస్తు న్నాం, బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలుగా మేమే క్యాంప్ ఆఫీస్ కి వస్తాం... మీరే ఆహ్వానించండి అని తెలిపారు.

ఎమ్మెల్యేతెల్లం. వెంకట్రావు వైఖరిపై బిఆర్ఎస్ సీనియర్ నేతలు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ మాట్లాడుతూ

నియోజకవర్గంలోని బిఆర్ఎస్ కార్యకర్తల కష్టం మీద కారు గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యే వెంకట్రావు పార్టీ మారి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాట వాస్తవం అని పార్లమెంటు ఎన్నికలకు ముందే కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయి పార్లమెంట్ కాంగ్రెస్అభ్యర్థిగా పోటీ చేసిన బలరాం నాయక్ గెలుపు కొరకు ప్రచారం చేసినది వాస్తవం కాదా. జూబ్లీహిల్స్ ముఖ్యమంత్రి గారి ఇంట్లో రేవంత్ రెడ్డి,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్న మాట వాస్తవం కదా. ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో కాంగ్రెస్ నేతల ఫ్లెక్సీలు బ్యానర్లు ముద్రించి వేపించింది వాస్తవం కాదా, అన్ని మరిచిపోయి పదవి పోతుంది అని భయంతో నేను బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నాను కాంగ్రెస్ పార్టీలో చేరలేదు ప్రజా సమస్యలపై ముఖ్యమంత్రి ని కలిశాను అని చెప్పటం ఆశ్చర్యకరంగా ఉందని. కాంగ్రెస్ పార్టీలో చేరలేదు కానీ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పోదేం వీరయ్య గారితో కలిసి నడుస్తా అంటే ఏమిటో మిరే చెప్పాలని అన్నారు

బి ఆర్ ఎస్ నియోజకవ ర్గనాయకులు రావులపల్లి. రాంప్రసాద్ మానె. రామకృష్ణలు.ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు నిజంగా బిఆర్ఎస్ పార్టీలో కొనసాగితే అంబేద్కర్ సెంటర్ వద్ద ఆఫీస్ కి సాదరంగా స్వాగతం చెబుతామని రావాలని విజ్ఞప్తి చేశారు..

లేకపోతే ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్దకు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు వస్తారని మీరైనా సాదరంగా ఆహ్వానించి బిఆర్ఎస్ కండువా కప్పుకోవాలని కోరారు.

ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ కుమార్,కోలారాజు, బత్తుల నరసింహులు, సోషల్ మీడియా అధ్యక్షులు ఇమంది నాగేశ్వరరావు, రావూరి రవి కిరణ్ కొలిపాక శివ, గోసుల వెంకట శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




జనసముద్రం న్యూస్ కరీంనగర్, సెప్టెంబర్ 12

మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లా స్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు సమన్వయంతో మాదకద్రవ్యాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలుజిల్లాలోసత్ఫలితాలనుఇస్తున్నాయని అన్నారు. పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో డ్రగ్స్ మూలాలను పెకిలించి వేయాలని పేర్కొన్నారు. ప్రైవేట్ మెడికల్ స్టోర్స్ లోనూ ముమ్మరంగా తనిఖీలు చేపట్టి డ్రగ్స్ అమ్మకాలను పరిశీలించాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, హాస్టళ్లు, కళాశాలలను సందర్శించి కేవలం డ్రగ్స్ పైనేకాకుండా మద్యపానం, ధూమపానం అనర్థాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంమాట్లాడుతూపోలీసుశాఖ తరఫున విద్యార్థులకు మత్తుపదార్థాలఅనర్థాలపైఅవగాహనకల్పిస్తున్నామని, డాగ్ స్క్వాడ్ ద్వారా ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇప్పటికే డ్రగ్స్ డిడక్షన్ కిట్లు తెప్పించామని, అవసరానికి అనుగుణంగా మరిన్ని కొనుగోలు చేస్తామని అన్నారు. జిల్లాలో డ్రగ్స్ వినియోగంపై ఉక్కు పాదం మోపుతామని అన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డీవో మహేశ్వర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సొమ్ము బిజెపి ది సోకు వైసిపి ఇది..!!

- కరోనా టైంలో రద్దు అయిన ట్రైన్స్ ను, యధావిధిగా నిలుపుదల జరగాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి పక్రిలో భాగంగా తీసుకున్న నిర్ణయము..!
- ప్రతిపక్షం కూడా లేను పార్టీ.. "ఊకదంపుడు ఉపన్యాసాలతో".. ప్రజలను మభ్యపెట్టడం..!!

అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 12 జనసముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో రైల్వే కోడూరు మండలం నందు రైల్వే కోడూరు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ

గత రెండు రోజులుగా పత్రికల్లో రైళ్లు నిలుపుదలకు సంబంధించి వస్తున్న వార్తలు చూస్తుంటే చాలా హాస్యాస్పదంగా ఉన్నాయి. ఏదైతే కరోనా మహమ్మారి కారణంగా దేశవ్యాప్తంగా అనేక రైల్వే స్టేషన్లలో కొన్ని ఎక్స్ప్రెస్ ట్రైన్స్, ప్యాసింజర్ ట్రైన్స్ ను రద్దు చేయబడ్డాయో అవి తిరిగి ఆయా స్టేషన్లలో ఆగడానికి అనుమతినిస్తూ మన ప్రధానమంత్రి వర్యులు మరియు రైల్వే శాఖ మాత్యులు అశ్విని వైష్ణవ్ తీసుకున్న నిర్ణయం. రెవెన్యు పరంగా మరియు ప్రయాణికుల సౌకర్యార్థం, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తీసుకొన్న ఒక ప్రక్రియలో భాగం తప్పితే మరే ఇతర కారణం కాదు అన్నది సుస్పష్టం. కానీ కొంతమంది సోకాల్డ్ ప్రాంతియ పార్టీలకు చెందిన కార్యకర్తలు రాజకీయ లబ్ధి కోసం ప్రజలను మభ్యపెట్టి తప్పుదోవ పట్టిస్తూ అంతా మా వల్లే జరిగింది. మేమే దీనికి కర్త, కర్మ, క్రియ, అనే విధంగా ఊకదంపుడు ఉపన్యాసాలతో పత్రికల్లో వ్యాసాలు రాయించుకుంటున్నారు ఇది చాలా జుగుప్సాకరంగా ఉంది.ఈ రైళ్ల నిలుపుదల అన్నటువంటి అంశం ప్రతీ రాష్ట్రంలోనూ దేశవ్యాప్తంగా ఒక ప్రక్రియలో భాగంగా తీసుకున్న నిర్ణయం తప్పితే మరే ఇతర ప్రైవేటు వ్యక్తుల ప్రమేయం ఇందులో లేదు అన్నది మరొకసారి



ఘంటాపథంగా తెలియజేస్తున్నాం.

ఇందులో ముఖ్యంగా దేశవ్యాప్తంగా కరోనా తరువాత ప్రయాణికుల సౌకర్యార్థం ప్రజల అవసరాల నిమిత్తం రైళ్ల నిలుపదలను గతంలో మాదిరి యధాతథంగా పునరుద్ధరించినందుకు మరొక్క మారు రైల్వే శాఖ మాత్యులు శ్రీ అశ్విని వైష్ణవ్ కేంద్ర ప్రభుత్వంలోని ఎన్ డి ఏ గవర్నమెంట్ కు రైల్వే కోడూరు నియోజకవర్గ బిజెపి తరఫున మా ప్రత్యేక కృతజ్ఞతలు, మరియు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాం..

# అర్ధ నగ్నంగా సాంప్రదాయ ఆయుధాలతో నిరసన తెలియజేస్తున్న గిరిజనులు

జనసముద్రంన్యూస్,తేది సెప్టెంబర్ 12

పాడేరు అల్లూరి జిల్లా ప్రభుత్వమా,, ఖబడ్దార్ మా బ్రతుకులు బుగ్గిపాలు చేసే హైడ్రోపవర్ ప్రాజెక్టు మాకొద్దు, ఎర్రవరం హైడ్రోపార్ పంపుడు స్టోరేజ్ పై పీజిబులిటీ ఫైనల్ రిపోర్ట్కు వ్యతిరేకంగా గొంది పాకాల పంచాయితీ , సమగిరి గ్రామంలో సాంప్రదాయక ఆయుధాలతో గిరిజనులు నిరసన తెలియజేశారు, ఈ సందర్భంగా ఎర్రవరం హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు, బోనంగి చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ రహస్యంగా సర్వేలు చేస్తున్నప్పటినుంచి గిరిజనులు పోరాటం చేస్తూనే ఉన్నారని అయినప్పటికీ ప్రభుత్వం తన పని తాను చేసుకుంటూ పోతుందని మండిపడ్డారు, ఎర్రవరం హైడ్రో పవర్ ప్రాజెక్టు కు లైన్ క్లియర్ చేస్తూ ఫైనల్ రిపోర్ట్ 459 పేజీల ను తయారు చేసిందని అన్నారు, అల్లూరి జిల్లాలో అనంతగిరి, అరకువేలి, హుకుంపేట, చింతపల్లి, కొయ్యూరు సరిహద్దు ప్రాంతమైన ఎర్రవరం ప్రాంతాలలో, నవయుగ, ఆదాని, శిరిడి సాయి ఎలక్ట్రికల్ లిమిటెడ్ వారికి, ఈ ప్రాంతాలలో ఉన్న హైడ్రో పవర్ పంప్ స్టోరేజ్ ల కంపెనీలు అప్పజెప్పిందని మండిపడ్డారు, గిరిజన చట్టాలకు హక్కులకు తగిన ప్రాధాన్యత మేము గౌరవిస్తామని చెప్పుకుంటూ నే, ఈ చట్టాలు హక్కులకు లెక్క లేకుండా ప్రభుత్వం తన పని తాను చేసుకుంటూ, హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణం కోసం జీవో నెంబర్ 51 విడుదల చేసిందని గుర్తు చేశారు, ఈ ఐదు మండలాలలో 14 పంచాయతీలు,



180 గ్రామాలు పరిధిలో 60 వేల మంది గిరిజనులు ఈ హైడ్రో పవర్ ప్రాజెక్టు వల్ల తమ భూములను స్వస్థలాలను వదిలి నిర్వాసితులు అవుతారని అన్నారు, ఇంతటి గిరిజనుల బతుకులను విధ్వంసం సృష్టించి ఒక ప్రైవేట్ శక్తులకు ఈ హైడ్రో పవర్ ప్రాజెక్టులు ఇవ్వడం గిరిజన బతుకులను నాశనం చేయడం అవసరమా అని మండిపడ్డారు, గిరిజన గ్రామ సభలకు మీరు ఇచ్చే గౌరవం ఇదేనా అని మండిపడ్డారు, కూటమి ప్రభుత్వం తీరు మార్చుకోకపోతే ఆదివాసి గిరిజన ప్రజల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి ధనుంజయ్, హైడ్రో పవర్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాట కమిటీ కో కన్వీనర్, గూడెపు రాజు,స్థానిక ప్రజలు, మాజీ సర్పంచ్ పొట్టుకూరి బెన్నస్వామి, సింగరి సత్తిబాబు, సెగ్గే సోమరాజు, చెర్రెకి వెంకటేశ్వర్లు, వార్డ్ మెంబర్ గెమ్మెలి బాలన్న, సాంగ్ సుబ్బారావు, వంతల మంగరాజు, పాంగి చిన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ హెచ్ ఆర్ సి కరీంనగర్ జిల్లా మీడియా కన్వీనర్గా రాచర్ల వేణు - రాష్ట్ర అధ్యక్షులు డా. మొగుళ్ల భద్రయ్య చే సన్మానం

జనసముద్రం న్యూస్ కరీంనగర్ సెప్టెంబర్12

జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) కరీంనగర్ జిల్లా మీడియా కన్వీనర్గా రాచర్ల వేణు సేవలను గుర్తించి, రాష్ట్ర అధ్యక్షులు డా. మొగుళ్ల భద్రయ్య శాలువాతో సన్మానం చేశారు.

ఈ సందర్భంగా డా. భద్రయ్య మాట్లాడుతూ, సమాజంలోని ప్రతి వర్గానికిన్యాయంచేరేలా కమిటీ సేవలు కొనసాగించాలని సూచించారు. మీడియా ద్వారా మానవ హక్కుల అవగాహన పెంపునకు కృషి చేయడం ఎంతో అవసరమని ఆయన ప్రస్తావించారు. కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఇమ్మడి ప్రణవ్తో పాటు పలువురుఎన్ హెచ్ ఆర్ సి కీలక సభ్యులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుడి కుటుంబానికి పిఆర్టి యుటిఎస్ సంఘం చేయూత



జగిత్యాల సెప్టెంబర్ 12 జనసముద్రం జిల్లా ప్రతినిధి

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెప్యాల లో పనిచేయుచున్న చింతపండు రాము స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ తేది 23బి8బి2025 రోజున దురదృష్టవశాత్తు అనారోగ్యంతో మరణించగా,పి ఆర్టియుటిఎస్ సంఘ సంక్షేమ నిధి నుండి,కుటుంబానికి ఈరోజు కరీంనగర్ లోని వారి స్వగృహంలో ఒక లక్ష రూపాయల(1,00,000/-) చెక్కును అందజేసిన పిఆర్టి యుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖఅధ్యక్షప్రధానకార్యదర్శులుబోయినపల్లిఆనందరావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి

ఈ కార్యక్రమంలో కొడిమ్యాల మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ అంజయ్య ప్రభుదాస్ పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

కల్వకుర్తి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 12

కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కోమ్మగొని యాదయ్య గౌడ్ అనారోగ్యంతో ఈరోజు తెల్లవారుజామున మృతి చెందారు విషయం తెలుసుకున్న కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ గారు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు తన వ్యక్తిగతంగా 3000 రూపాయలు కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించారు వీరి వెంట మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సత్యం. కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యప్రకాష్ రావు. కల్వకుర్తి బీఆర్ఎస్ మండల అధ్యక్షులు విజయ్ గౌడ్. కల్వకుర్తి పట్టణ బీ ఆర్ఎస్ అధ్యక్షులు బావుండ్ల మధు



మాజీ మార్కెట్ చైర్మన్ బాలయ్య మాజీ ఎంపీటీసీ మల్లేష్ యువ నాయకులు కిషోర్ మాజీ సర్పంచులు ఎంపీటీసీలు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# స్టేషన్ మాస్టర్, లోకోపైలట్ లను సత్కరించిన డిఆర్ యూ సీసీ మెంబర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి





అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 12 జనసముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూర్ నియోజకవర్గంలోని రైల్వే స్టేషన్ వద్ద ముంబై టు చెన్నై వెళ్లే లోకమాన్య తిలక్రైలు కరోనా తరువాత నిలుపుదల ఆపివేయడంతో కోడూరు నుండి చెన్నై వెళ్లే వ్యాపారస్తులు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవుతుండడంతో , ఈ సమస్యను పలువురు రాజంపేట పార్లమెంటు సభ్యులు పీవీ మిథున్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, వారు పలుమార్లు రైల్వే మంత్రి, మరియు అధికారులను కలిసి వినతిపత్రం సమర్పించగ నేటి నుండి రైల్వే కోడూరులో స్టాపింగ్ సౌకర్యం కల్పియడంతో ఈరోజు ఉదయం కోడూరు స్టేషన్ మాస్టర్ మరియు లోకో పైలట్ల కు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించిన వైఎస్ఆర్సిపి రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షుడు, గుంతకల్లు రైల్వే బోర్డ్ మెంబెర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి మరియు వైసీపీ నాయకులు. అనంతరం వారు మాట్లాడుతూ లోకమాన్య తిలక్ ఎక్స్ప్రెస్ కు రైల్వే కోడూరులో నిలుదలా ఘనత ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి వల్లే సాధ్యమైందని భరత్ కుమార్ రెడ్డి అన్నారు లోకమాన్య తిలక్ ఎక్స్ప్రెస్ రైల్వే కోడూరు స్టేషన్లో స్టాపింగ్ సౌకర్యం కల్పించినందుకు రైల్వే అధికారులకు, వైస్సార్సీపీ ఎంపీ మిథున్ రెడ్డి కి తల్లెం భరత్ కుమార్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వ్యాపారస్తులు ప్రయాణికులు విద్యార్థులు లోకమాన్య తిలక్ ఎక్స్ప్రెస్ స్టాపింగ్ సౌకర్యం కల్పించినందుకు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి గారికి మరియు తల్లెం భరత్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ తోట శివసాయి,సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు హరికృష్ణ రెడ్డి, మాధవరం పోడు సర్పంచ్ కృష్ణారెడ్డి, రాఘవ రాజాపురం సర్పంచ్ రమణ, గంగరాజుపోడు సర్పంచ్ రామకృష్ణయ్య, బుడుగుంట పల్లి సర్పంచ్ చంద్రశేఖర్, ఉర్లగడ్డ పూడు సర్పంచ్ గోపి, కొరముట్ల శేఖర్,ఎంపీటీసీ నూక మహేష్ రెడ్డి, ఎంపీటీసీ, పుష్పలత, ఆంజనేయులు, జిల్లా కోఆప్షన్ సభ్యులు అన్వర్ భాషా, యాదవసంగం అధ్యక్షులు కౌరెడ్డి సిద్దయ్య,పట్టణ అధ్యక్షుడు సి హెచ్ రమేష్,మాజీ జడ్పిటిసి మారెళ్ళ రాజేశ్వరి ఆర్యవైశ్య సంగమ్ అధ్యక్షుడు గుణిశెట్టి రమేష్,అనంతరాజుపేట మణి, షఫీ రఘు, కరీముల్లా, పవన్, ఇర్ఫాన్,మణి, శ్రీను, తదితర నాయకులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ చైర్మన్ షఫీ నాయక్ ను సన్మానించిన రైతు సంఘం నాయకులు

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 12



లక్కిరెడ్డిపల్లె మార్కెట్ యార్డ్ కార్యాలయం నందు లక్కీరెడ్డిపల్లి నూతనమార్కెట్ యార్డ్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్. ఎస్. ఎం. డి. షఫీనాయక్ ని మరియు పాలక వర్గ సభ్యులు బీజేపీ. సీనియర్ నాయకులు కొర్లకుంట. కృష్ణయ్య ని ఆంధ్రప్రదేశ్ రైతు చైతన్య ప్రచార సేవా వేదిక రాష్ట్ర కన్వినర్ చెంచర్ల. ఆంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మాణించడం జరిగింది ఈ సందర్బంగా చెంచర్ల ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో ని అత్యంత వెనుక బడిన రాయచోటి నియోజక వర్గం లో గల లక్కీరెడ్డిపల్లి ప్రాంతాన్ని అన్ని విధాలుగా రైతులకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి అభివృద్ధి పరిచి రైతులకు అందుబాటులో కి మార్కెట్ యార్డ్ ను తీర్చి దిద్దాలని అవసరం అయితే ప్రత్యేక నిధులు తెప్పించకుని రైతులను అన్ని విధాలా ఆదుకోవాలని రైతు చైతన్య ప్రచార సేవా వేదిక ద్వారా నూతన చైర్మన్ ని మరియు పాలక మండలి సభ్యులు ను కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో రైతు చైతన్య ప్రచార సేవా వేదిక రాష్ట్ర కో -కన్వినర్ బాలిపోగు. కదిరయ్య, రాష్ట్ర ప్రచార కన్వినర్ . చంద్రయ్య, జిల్లా కన్వినర్ అబ్బాస్ అలీ ఖాన్, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు లక్కీ. శశిధర్ జిల్లా నాయకులు నల్లగాళ్ల. గంగాధర్ బీజేపీ లక్కీరెడ్డిపల్లి మాజీ మండల అధ్యక్షులు జయచంద్ర నాయుడు టీడీపీ నాయకులు చంద్రశేఖర్, తుమ్మల.మల్లికార్జున, తిరుపతి. వెంకట రమణ, మెడికల్ స్టోర్. రవీంద్ర యాదవ్, శంకరప్ప, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులను పరిశీలించిన ఎంపీడీవో సుజాత



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 12:**
ఒంటిమిట్ట పంచాయతీ కార్యదర్శి సుధాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఒంటిమిట్టలో చేపట్టిన పారిశుద్ధ పనులను ఒంటిమిట్ట ఎంపీడీవో సుజాత పరిశీలించారు ఒంటిమిట్ట టౌన్ లోని దళితవాడ అరుంధతి వాడలను పారిశుధ్య పనులనుకోదండరామ కాలనీలో మెడికల్ క్యాంపును చెంచువారి పల్లెలో వాటర్ ట్యాంక్ శుభ్రం చేసే కార్యక్రమాలనుఎంపీడీవోకార్యదర్శితోకలిసిపరిశీలించారుగ్రీన్అంబాసిడర్ లతో పురవీధుల్లో బ్లీచింగ్ చల్లించారు
ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం వర్షాలు కురవడంతో జ్వరాలు జబ్బులు ప్రభలే అవకాశం ఉందన్నారు ప్రజలు పరిసరాల శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట పంచాయతీ ఒంటిమిట్ట కార్యదర్శి సుధాకర్ ఒంటిమిట్ట ఆశ వర్కర్ కోటేశ్వరి గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు

## ప్రమాదవశాత్తు ఆటో బోల్తా ప్రయాణికులకు గాయాలు



**సంబేపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 12**
అన్నమయ్య జిల్లా,సంబేపల్లి మండల పోలీస్ స్టేషన్ ఎదురుగా కుక్క అడ్డు రావడంతో ఆటో బోల్తా పడింది.వేగంగా వస్తున్న ఆటోను డ్రైవర్ కంట్రోల్ చేయలేక పోవడంతో ఆటో బోల్తా పడినట్లు స్థానికులు తెలిపారు.ఈ ప్రమాదం లో ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరికీ గాయాలయ్యాయి.గాయపడిన క్షతగాత్రులను వెంటనే చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు..

## ముఖ్యమంత్రి సహాయనిధి ఎన్నో పేద కుటుంబాలను ఆదుకుంటుంది ఎమ్మెల్యే మద్దిపాటి.

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 12**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ద్వారకాతిరుమల మండలం సిహెచ్ పోతే పల్లి గ్రామానికి చెందిన నిట్ట సుబ్బారావు కి వైద్య ఖర్చుల నిమిత్తం, ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 400000/- నాలుగు లక్షల రూపాయల ఎల్ ఓ సి, నీ గోపాలపురం నియోజకవర్గం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు శుక్రవారంనల్లజర్లశాసనసభ్యులువారి క్యాంపు కార్యాలయం నందు నిట్ట సుబ్బారావు భార్యకు అందజేశారు.
ఈ సందర్భంగా శాసనసభ్యులు వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ఎన్నో పేద కుటుంబాలను ఆదుకుంటుందని మన గోపాలపురం నియోజకవర్గంలో ఎవరికి ఎలాంటి వైద్య ఖర్చులకు ఇబ్బంది లేకుండా తక్షణమే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సహాయం అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు.



ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ , జడ్పిటిసి శామ్యూల్ , తిరుమలంపాలెం సొసైటీ చైర్మన్ మాసిరెడ్డి హరిబాబు , సిహెచ్ పోతేపల్లి గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు గాజుల గణేష్ , స్థానిక నాయకులు తదితరులున్నారు.

## కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ కి కలిసిన దేవరపల్లి మండలం పార్టీ నాయకులు.



**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 12**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల ప్రతినిధి.**
రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్గా ఎన్నికైన ద్వారకా తిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ ని కలిసి శాలువా కప్పి సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలియజేసిన దేవరపల్లి మండల తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు,
ఈ కార్యక్రమంలో దేవరపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఆంద్రుఅనిల్ , ఎర్నగూడెం సొసైటీ చైర్మన్ సుబ్బరాజు, దేవరపల్లిమండలతెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు ముళ్ళపూడి దొరాజీ చౌదరి , గన్నమని హరికృష్ణ , యాగంటి వెంకటరత్నం,చిన్ని ,తదితరులున్నారు.

## మీర్పేట్ హౌసింగ్ బోర్డులో వాటర్ వాష్ సెంటర్ ప్రారంభం
## - ముఖ్య అతిథిగా పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.12)జనసముద్రం న్యూస్**
ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై,మీర్పేట్ హౌసింగ్ బోర్డు పరిధిలో ఏర్పాటు చేసిన వాటర్ వాష్ సెంటర్‌ను శుక్రవారం ప్రారంభించారు.
ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంలో పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ యువత కాలయాపన చేయకుండా స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని వ్యాపారవేత్తలుగా ఎదగాలి.ప్రభుత్వం అందించే స్వయం ఉపాధి పథకాలను సమర్థంగా వినియోగించుకోవాలి.దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది అని పేర్కొన్నారు.అలాగే వాటర్ వాష్ సెంటర్ నిర్వాహకులు మన్నికైన సేవలందించి వినియోగదారుల విశ్వాసాన్ని గెలుచుకుని వ్యాపారాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్



ప్రెసిడెంట్ కప్పర్ సాయి కిరణ్ గౌడ్,శ్రీనివాస్ ముదిరాజ్,బండిరాలకిషోర్,రాయనిఉదయ్‌కిరణ్,మల్లేష్, సురేష్ గౌడ్,అజీజ్,జిల్లా అగ్రికల్చర్ మార్కెటింగ్ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్,ఆకాష్,మహేందర్,బాలకృష్ణ,బీసీ సంఘం జేఏసీ చైర్మన్ వెంకన్న గౌడ్,చిన్న,రాజు,నవీన్ గౌడ్,జెమినీ,గణేష్,యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాజేష్,తరుణ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా డీఎస్పీ రఘు చందర్ ని కలిసిన తెలంగాణ రాష్ట్ర క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ కౌన్సిల్ మెంబర్

**- క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010**
**- జిల్లా హాస్పిటల్స్, క్లినిక్స్, దయాగ్నొస్టిక్ సెంటర్స్ రిజిస్ట్రేషన్, రెగ్యులేటరీ అథారిటీ**

**( జనసముద్రం న్యూస్ న్యూస్ ప్రతినిధి హుస్సేన్)**
జగిత్యాల జిల్లా డీఎస్పీ రఘు చందర్ ని క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్.జిల్లా హాస్పిటల్స్, క్లినిక్స్, దయాగ్నొస్టిక్ సెంటర్స్ రిజిస్ట్రేషన్, రెగ్యులేటరీ అథారిటీ. విధి విధానాల గురించి, జిల్లా డీఎస్పీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర క్లినికల్? ఎస్టాబ్లిష్?మెంట్? కౌన్సిల్ మెంబర్ సంజయ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసినట్టు తెలిపారు. జిల్లా డీఎస్పీ రఘు చందర్ తో క్లినికల్? ఎస్టాబ్లిష్?మెంట్? యాక్ట్.జిల్లా హాస్పిటల్స్, క్లినిక్స్,




దయాగ్నొస్టిక్ సెంటర్స్ రిజిస్ట్రేషన్, రెగ్యులేటరీ అథారిటీ) 2010 గురించి చర్చించినట్టు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ:ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. సెప్టెంబర్.12.**
రాజేంద్రనగర్ లోని స్వగృహంలో ప్రజల నుండి సమస్యల అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే
గుడివాడ నియోజకవర్గ పరిధిలోని ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తానని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు.
గుడివాడ పట్టణం రాజేంద్రనగర్ లోని ఆయన స్వగృహంలో గుడివాడ పట్టణం మరియు
నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజల నుండి ఎమ్మెల్యే రాము సమస్యల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల వినతులను క్షుణ్ణంగా పరిశీలించిన ఎమ్మెల్యే రాము.. ప్రజలు చెప్పిన సమస్యలను సావధానంగా వింటూ సంబంధిత శాఖల అధికారులకు ఫోన్లు చేసి పలు సమస్యల తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు.
ప్రజల న్యాయబద్ధమైన సమస్యల పరిష్కారానికి



శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా తనను కలిసిన వారికి ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... తన దృష్టికి వచ్చిన ప్రజల వినతులను త్వరగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.
అర్జీదారుల సమస్యలను సంబంధిత శాఖ అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.
ప్రజా శ్రేయస్సే సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు.
పలువురు కూటమి నాయకులు , పలు గ్రామాల పెద్దలు ప్రజా సమస్యలను ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకురాగా.... జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు చేకూరు జగన్ మోహన్ రావు, తదితరులు వినతుల స్వీకరణలో ఎమ్మెల్యే రాము వెంట ఉన్నారు.

## సూపర్ సిక్స్ సూపర్ ఫ్లాప్

**- సభలు పెట్టి డప్పు కొట్టుకున్నంత మాత్రాన అభివృద్ధి చేసినట్టు కాదు**
**- చంద్రబాబు చేసేది గోరంత చెప్పేది కొండంత**
**- వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్**

**రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 12**
సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ అని సభలు పెట్టి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు సూపర్ సిక్స్ సక్సెస్ అయిందని చెప్పుకోవడానికి కొంతఐన సిగ్గుండాలి. బీసీ నాయకులతో కలిసి వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ మీడియాతో మాట్లాడుతూ. సూపర్ సిక్స్ సక్సెస్ కాదు సూపర్ ఫ్లాప్ అయ్యా చంద్రబాబు గారు ఆడబిడ్డ నీది నెలకు 1500 రూపాయలు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి నెలకు 3000 రూపాయలు. నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు. బీసీలకు 50 ఏళ్లకు పింఛను. ఇవ్వలేదు ఇలాగా ఎన్నో కార్యక్రమాలకు మంగళం పాడి ఈరోజు సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ అని డప్పు కొట్టుకుంటున్న కూటమి నాయకులు అయ్యా రైతుల కష్టాలను చూడడం లేదు నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం లేదు. రైతులకు సరియైన సమయానికి ఎరువుల విత్తనాలు అందించడం లేదు. కానీ రాష్ట్రాన్ని 2,047 నెంబర్ వన్ చేస్తానంటున్నారు. కానీ 2025 నాటికే అప్పులలో ఆంధ్రను నెంబర్ వన్ చేశారు.. మరీ ఇప్పుడు కొత్త ఎత్తుగడ వేస్తున్నారు. పూర్తి అయిన మెడికల్ కాలేజిలు గుత్తందారులకు అప్పజెప్పాలని చూడడం. మిగతా నిర్మాణంలో ఉన్న మెడికల్కాలేజీలునేనేతెచ్చానుఅని చెప్పుకుంటున్నారు చంద్రబాబు . వైయస్సార్ ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీలు తెచ్చి అందులో ఏడు కాలేజీలు పూర్తి చేసి. మిగతా పది కాలేజీలు పూర్తయ్య దశకు చేరుకున్నాయి. 17 మెడికల్ కాలేజీలు తెచ్చి ఆంధ్రాను ఇలా ఎంతో అభివృద్ధి చేసిన జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధిని. చంద్రబాబు ఎలాగైనా తన ఖాతాలో వేసుకోవాలని చూస్తున్నాడు లేనిపోనిఅబద్దాలతో చిలక పలుకులు పలుకుతూ తన పచ్చ పత్రికలు. మీడియా ఛానల్ ల ద్వారా డబ్బా కొట్టుకుంటున్నారు అయ్యా బాబు గారు నీ పేరు చెబితే ఒక సంక్షేమ పథకం గుర్తు రాదు నీ పేరు చెబితే ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమం గుర్తుకురాదు కానీ ఎవరో చేసినా అభివృద్ధి అదంతా నీ ఖాతాల వేసుకోవాలని చూసుకుంటారు అలా చెప్పుకోవడం తప్ప మీరు ఇక దేనికి పనికిరారు. జనాలు నిన్ను చూసి నవ్వుకుంటారే తప్ప నీ మాటలు నమ్మే పరిస్థితిలో లేరు ఎందుకంటే ఆంధ్ర ప్రజలు చదువుకున్న విద్యావంతులు అందరూ మేధావులే నీ కళ్ళు బుల్లి మాటలు వినే పరిస్థితిలో లేరు ఇకనైనా అబద్ధాలు మాట్లాడడం మానేసి నిజమైన అభివృద్ధి కార్యక్రమం ఒకటిన్న చేసి నీ జీవితంలో మీరు రిటైర్మెంట్ అయితే బాగుంటుంది. రైతులను ముంచారు. మహిళలను ముంచారు. కర్షకులు కార్మికులను. ఉంచుతున్నారు. నిరుద్యోగులకు




పంగనామం పెట్టారు. విద్యార్థులకు ఫీజులు చెల్లించకుండా వాళ్ళ జీవితాలను నడిరోడ్డేల్లోకి లాగుతున్నారు. విద్యా వైద్యాన్ని నిర్వీరాగం చేశారు. ప్రైవేటు గుత్తందారులకు అప్పజెప్పారు. ఇకనైనా మీరు జగన్మోహన్ రెడ్డి లాగా బతకాలి అని ఒక రోజైనా ఆలోచించి. విద్యకు. వైద్యానికి. రైతులకు. ప్రభుత్వం అందించాల్సిన సాయం అందించండి. మహిళలకు ఉద్యోగులకు మీ వంతు సాయం చేయడానికి చూడండి గాని అబద్దాల మాటలతో కాలయాపన చేస్తూ కాలం గడపకండి ఎందుకంటే ఇప్పటికే 16 నెలలు గడిచిపోయినది ఇకనైనా ఒకటన్న అభివృద్ధి కార్యక్రమాలు చేసి అయ్యా నేను ఇది చేశాను నా జీవితంలో అని చెప్పుకుంటే బాగుంటుందని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు అనుకుంటున్నారు అని. వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్.కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈసీ సెల్ ప్రధాన కార్యదర్శి బసవరాజు. డిసి సెల్ కడప జిల్లా అధ్యక్షులు శివరాం యాదవ్. రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి శివ యాదవ్. పాల్గొన్నారు...

## బలభద్రపురంలో “ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉచిత ఉపకరణముల నిర్ధారణ శిబిరము” ను ప్రారంభించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి.

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు, సెప్టెంబర్:12**
తూర్పుగోదావరిజిల్లాఅనపర్తినియోజికవర్గంబిక్కవోలు మండలం బలభద్రపురం సబ్బెళ్ళ బుల్లియ్య రెడ్డి జడ్పీ హైస్కూల్ లో “ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉచిత ఉపకరణముల నిర్ధారణ శిబిరము”ను అనపర్తి శాసనసభ్యులునల్లమిల్లిరామకృష్ణారెడ్డిప్రారంభించారు ఈసందర్భంగాఅనపర్తిశాసనసభ్యులు మాట్లాడుతూ.. ఇవాళ సమగ్ర శిక్షలో భాగంగా సమగ్ర శిక్ష అభియాన్ విద్యా విభాగం ఏదైతే దివ్యాంగులకు సంబంధించిన ప్రత్యేక అవసరాలు పిల్లలకి ఏర్పాటు చేసిన ఏదైతే ఇవాళ మెడికల్ క్యాంపులో పాల్గొంటున్న చిన్నారులకి నా శుభాశీస్సులు ఇది ఒక విధంగా బాధాకరమైన వ్యవహారం కానీ ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు విధివంచితులైన ఈ దివ్యాంగులకు ప్రభుత్వం తరఫు నుంచి సహకారం అందించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం తీసుకోవడం జరుగుతుందని,ఈ సర్వ శిక్ష అభియాన్ అనేది ఇప్పుడు ప్రస్తుతం సమగ్ర శిక్ష అభియాన్ ను ఈ సర్వ శిక్ష అభియాన్ ని వాజ్పేయి ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు గాని ఏర్పాటు చేయటం జరిగిందని,ఈ సమగ్ర శిక్ష అభియాన్ విద్యా విధానం ద్వారా ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకి మనం రకరకాల కార్యక్రమాల్ని తీసుకోవడం జరిగిందని,
ప్రభుత్వాలు ఎంత మద్దతు తెలియజేసిన నైతికంగా సమాజంలో మద్దతు తెలియజేసిన ఈ ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు వారు ఇబ్బంది పడడమే కాకుండా,వారి సంరక్షకులు తల్లిదండ్రులుగాని,వారి సంరక్షణగాని వారందరూకూడా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటా ఉంటారని, ముఖ్యంగా ఇలాంటి మానసిక ఎదుగుదల లేని పరిస్థితుల్లో ఉన్న పిల్లలకోసం ఇద్దరూ పేరెంట్స్ ఉంటే ఒకళ్ళయినా వారితో ప్రతిరోజు ఉండాల్సిన అవసరం వుంటుంది. అటువంటివారికిజీవితాంతంసహకారంఅందించాలని , మరో పక్కన అదే కుటుంబంలో ఇద్దరు ముగ్గురు పిల్లలు ఉంటే తల్లిదండ్రులు ఊహించుకోలేని ఇటువంటి పరిస్థితుల్లో వారికి ప్రభుత్వం తరఫునుంచి సహకారం అందివ్వాలి ప్రభుత్వం తరఫునుంచి అన్ని విధాల ఆదుకోవాలి అనే ఉద్దేశంతో ఇవాళ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కార్యక్రమాలను తీసుకోవడం జరిగిందని.వారికి ఎంతో కొంత సహకారం ప్రభుత్వం నుంచి సహకారం కనీసం స్థాయిలో ఉండాలని. తద్వారావారికి ఎంతో కొంత సహకారం



అందివ్వాలని ఒక ఆలోచనతోనే కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగిందని. అదేవిధంగా ఇప్పుడు పీడీ చెప్పడం జరిగిందని తూర్పుగోదావరి జిల్లాలో 2,987మందిపిల్లలకుగుర్తించడంజరిగిందని,వాస్తవానికి ఈ సంఖ్య ఇంకా ఉంటుందని,కొద్దిగా ఆర్థికంగా సంపన్నమైన కుటుంబాలు వారు వారి ప్రభుత్వంపైన ఆధారపడకుండా వారి కార్యక్రమాలు వారు నిర్వహించుకుంటూ వారి పిల్లల వారి సాగుతూ ముందుకు వెళ్తా ఉంటారని అటువంటి పరిస్థితుల్లో కొంతమంది దగ్గరికి రావడం జరుగుతుంది.అనేక కార్యక్రమాలు తీసుకొని ఇక్కడ ఏదైతే ఈ క్యాంపు ద్వారా వారి ఉపకరణములు కూడా అంది ఇవ్వాలని ప్రభుత్వంఆలోచనచేసామని,ముఖ్యంగాచంద్రబాబునాయుడు అయితే పిఫోర్ అనే కార్యక్రమాన్ని తీసుకొని, ఆ పిఫోర్ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో గాని, జిల్లాల్లో గాని సంపన్నులు గాని, వ్యాపారులు గాని వారందరూ కూడా సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలనిఆలోచనతోఈ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం ద్వారా వారికి మరింత సహకారం అందించాలని ఒక విదానంగా పెట్టుకోవడం జరిగిందని,దానిలో భాగంగానే ఈరోజు బుల్లి వెంకటరెడ్డి, వారి కుమారుడు ఇద్దరు సహకారం అందించడంతోఈకార్యక్రమంచేయడంజరుగుతుందని,ఈ విధంగా ప్రతి గ్రామంలో ప్రతి ఒక్క వ్యక్తి కూడా ఆర్థికంగా సంపాదన వ్యక్తి కొంత సహకారం కొంతమందికి అంది ఇవ్వాల్సిన పరిస్థితి కూడా ఉందనేది ఈ సందర్భంగా గ్రహించాల్సిన అవసరం ఉంది. ఈరోజు ప్రభుత్వం సంక్షేమం,అభివృద్ధి కాకుండా సేవా రంగంలో కూడా ముందుకు వెళ్లాలి మరి ఈ ప్రత్యేక అవసరాల పిల్లల్ని ఆదుకోవడం మాత్రమే కాదు ప్రభుత్వం అంటే సేవ చేయడం అనే ఉద్దేశంతో ఈవేళ డబుల్ ఇంజన్ సర్కార్ ఏదైతే కూటమి ప్రభుత్వం కేంద్రంలో రాష్ట్రంలో ఉందో అనేక కార్యక్రమాన్ని వాళ్ళు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ విభిన్న ప్రతిభావంతులు అత్యంత ప్రతిభ కనబరిచే పరిస్థితిని కూడా మనం చూసాం ఇప్పుడే మన నియోజకవర్గంలో ఒక అబ్బాయి సత్యంశెట్టి మణికంఠ డిఎస్సీ క్వాలిఫై అవ్వడం అనేది నిజంగా అభినందనలు, అటువంటి వ్యక్తిని తయారు చేసిన వారు ఎవరైతే ఉన్నారో వారిని కూడా మనం హృదయపూర్వకంగా అభినందించాల్సిన అవసరం ఉందని,వారు పట్టు వదలకుండా వారికి దివ్యాంగులు అనే మాటనే మర్చిపోయెలా వారు విజయం సాధించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యా శాఖ అధికారులు, ఉపాధ్యాయులు, ఎంపీపీ, బిక్కవోలుమండలంఎన్డీఏ నాయకులు, బలభద్రపురం గ్రామ ఎన్డీఏ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శనివారం,సెప్టెంబర్ 13.2025

## శ్రీవారి సేవలో ఎంపీ మరియు ఎమ్మెల్యేలు

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 12**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి విశాఖపట్నం ఎంపీ మతుకుమిల్లి భరత్, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బోలిశెట్టి శ్రీనివాసరావు , ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు చింతలపూడి మాజీ ఎమ్మెల్యే గంటా మురళి, మాజీ జడ్పీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు, ఉదయం విచ్చేశారు.వారికి ఆలయ అధికారులు, పండితులు తూర్పు వైపు గాలిగోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలుకుగా ప్రదక్షిణల

అనంతరం స్వామి వారి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.

అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు ,స్వామివారి ప్రసాదాలను శేష వస్త్రాన్ని సమర్పించారు.అనంతరం ఆలయ డి ఈ వో భద్రాజి మరియు ఏ ఈఓ నటరాజు రావు స్వామి వారి జ్ఞాపికను అందించారు.ఆలయ సిబ్బంది , తెలుగుదేశం పార్టీ వాణిజ్య సేల్ విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ ,జిల్లా యాదవ సంఘం నాయకులు కూరాకుల బుజ్జి,




కూటమి నాయకులు తదితరులున్నారు.

## ఈవ్ టీజింగ్ కు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు



**- మదనపల్లె పట్టణంలోని జూనియర్, డిగ్రీ కళాశాలల వద్ద ఈవ్ టీజింగ్ కు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించిన మదనపల్లె టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె.రాజారెడ్డి.**
**- ఈవ్ టీజింగ్ చేస్తున్నారనే సమాచారంతో మదనపల్లె రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కే. రాజారెడ్డి, రహీముల్లా, మదనపల్లె సబ్-డివిజన్ శక్తి టీం సిబ్బందితో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.**

**జనసముద్రం న్యూస్,మదనపల్లి, సెప్టెంబర్ 12:**

అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు మదనపల్లె సబ్-డివిజన్ పోలీస్ ఆఫీసర్ ఎస్. మహేంద్ర ఆధ్వర్యంలో మదనపల్లె టౌన్ డిగ్రీ, జూనియర్ కాలేజీల వద్ద ఈవ్ టేజింగ్ చేస్తున్నారనే సమాచారంతో మదనపల్లె రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కే. రాజారెడ్డి, రహీముల్లా, మదనపల్లె సబ్-డివిజన్ శక్తి టీం సిబ్బందితో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మోటార్ సైకిల్ లను స్పీడ్ గా నడుపుతున్న విద్యార్థులను పట్టుకుని, పోలీస్ స్టేషన్ కు తీసుకుని వచ్చి వారికి కౌన్సిలింగ్ చేసి, వారి తల్లితండ్రులను, పిలిపించి, సదరు విద్యార్థులను వారి తల్లితండ్రులను అప్పగించడం జరిగింది.ఇకమీదటఈవ్ టేజింగ్ పాల్పడితే విద్యార్థులపై కటినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడైనా కాలేజీల వద్ద ఈవ్ టేజింగ్ జరిగినట్లు అయితే వెంటనే సమాచారం ఇవ్వాలనికాలేజియాజమన్య మున కు,ప్రజలకుసందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## విద్యుత్ షాక్ తగిలి వృద్ధురాలు కి తీవ్ర గాయాలు

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, సెప్టెంబర్ 12:**

అన్నమయ్య జిల్లా ములకలచెరువు మండలం కాలవపల్లి పంచాయతీ రెడ్డివారిపల్లిలో శుక్రవారం తెల్లవారుజామున విద్యుత్ షాక్ తగిలి వృద్ధురాలు వెంకటలక్ష్మి(90)తీవ్ర గాయాలు.108 వాహనంలో మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలింపు పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచనల మేరకు తిరుపతి ఆసుపత్రికి తరలించారు.





## మదనపల్లి-తిరుపతి హైవేపై గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టి చేనేత కార్మికుడు దుర్మరణం

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, సెప్టెంబర్ 12:**

అన్నమయ్య జిల్లాలోని మదనపల్లి మండలంలో గురువారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి చేనేత కార్మికుడు దుర్మరణం చెందాడు. ఈ విషాదకర ఘటనకు సంబంధించి తాలూకా పోలీసుల కథనం.. మదనపల్లి ఎస్టేట్లో కాపురం ఉండే గురుమూర్తి కొడుకు వి.నాగార్జున (29) చేనేత కార్మికుడుగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. వాల్మీకిపురం మండలం, చింతపర్తిలో ఉన్న తన భార్య లావణ్య వద్దకు బైక్లో వెళుతుండగా మార్గమధ్యంలోని కాశీరావు పేట హైవే పై గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి అక్కడి కక్కడే మృతి చెందాడు.

## శ్రీ చింతల రామచంద్రా రెడ్డి కి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, వాల్మీకిపురం, సెప్టెంబర్ 12:-**

వాల్మీపురం లో పీలేరు మాజీ శాసన సభ్యులు శ్రీ చింతల రామచంద్రా రెడ్డి ని పీలేరు మండలం వైస్సార్సీపీ శ్రేణులు ఎంపీటీసీ ముడుపులవేముల అమరనాథ రెడ్డి,జిల్లా బీసీ సెల్ సెక్రటరీ వినోద్ గౌడ్, జిల్లా ఐటీ వింగ్ వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ రెడ్డి,ముడుపులవేముల సర్పంచ్ పుల్లారెడ్డి గారి చంద్రా రెడ్డి,నీరజచంద్రా రెడ్డి దంపతులు, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు చీకటిపల్లి రమణ, ప్రదీప్ బాబు, అరుణ, రాష్ట్ర వైస్సార్సీపీ మహిళా విభాగం జాయింట్ సెక్రటరీ డి. హరిత, మదనపల్లి మున్సిపల్ కోఆప్షన్ మెంబెర్ శారద, చంద్రకళ



తదితరులు మర్యాద పూర్వంగా కలిసి కలిసి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు.

## ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు కి వినతి పత్రం అందజేసిన సీపిఐ నాయకులు

**జనసముద్రంన్యూస్, ,సెప్టెంబర్ 12**
**పల్నాడు జిల్లా, నరసరావుపేట**

నర్సరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ని మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామ్ నికలిసిశుక్రవారంసీపిఐ పార్టీ ఆధ్వర్యంలో మెమోరాండం సమర్పించడం జరిగింది. రొంపిచర్ల, నకరికల్లు, శావల్యాపురం, ఈపూరు మండలాల కరెంటు సబ్స్టేషన్లను చిలకలూరిపేటలో డివిజన్ ఏర్పాటు చేసి కలపాలని ప్రతిపాదనని నిలుపుదల చేయాలని కోరడమైనది.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, ఏరియా కార్యదర్శి సిహెచ్ సత్యనారాయణ రాజు, సిపిఐ మండల కార్యదర్శి రోడ్డ అంజిరెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ



నాయకులు సిహెచ్ నాగేశ్వరావు, యు. రాజు తదితరులు పాల్గొన్నారు .

## సెప్టెంబర్ 15, 16 తేదీలలో బలభద్రపురం గ్రామంలో జరగబోయే క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లను చేయించుకోవాలని ప్రజలందరికి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి.

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు, సెప్టెంబర్:12**

తూర్పుగోదావరిజిల్లాఅనపర్తినియోజికవర్గంబిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో సెప్టెంబర్ 15, 16 తేదీలలో బలభద్రపురం గ్రామంలో జరగబోయే క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లను చేయించుకోవాలని ప్రజలందరికిశాసనసభ్యులు నల్లమల రామకృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ బలభద్రపురం గ్రామంలో

క్యాన్సర్ వ్యాధులు ఎక్కువగా ఉంది ఎక్కువ మంది క్యాన్సర్ మారిన పడ్డారు అని విషయం ఉందొ అది గతంలో నేను శాసనసభలో ప్రస్తావించడం, అప్పుడు ప్రభుత్వం ఇక్కడ ఒక క్యాంపు కూడా కండక్ట్ చేయడం జరిగింది. ఒక తప్పుడు ప్రచారం నిర్వహించారు ఈ గ్రామంలో క్యాన్సర్ ఉంది అని బయటకు తెలిస్తే శాసనసభ వస్తుంది ఆ రోజు క్యాంపు కి రాకుండా గ్రామ ప్రజానీకానికి భయనీకాని వాతావరణం పరిస్థితుల్లో ఏ విధంగా దీనిపైన ముందుకు వెళ్లాలి అనేది ప్రభుత్వం ఆలోచన చేసింది ఈ లోపుగా మన చుట్టుపక్కల ఎవరైతే ప్రైవేట్ హాస్పిటల్ వారు ఉన్నారో వాళ్ళందరూ కూడా ఇక్కడ గ్రామంలో అత్యధికంగా ఉన్నారు మా దగ్గరికి వస్తున్నారని చెప్పడం జరిగింది. వాళ్లు కూడా చెప్పడం జరుగుతుంది అందువల్ల ఈ విషయాలన్నీ మీడియా ద్వారా తెలుసుకున్న తర్వాత నందమూరి తారక రామారావు అబ్బాయి హిందూపురం శాసనసభ్యులు బాలకృష్ణ నేను వారందరూ నాతో మాట్లాడటం

ఈ బలభద్రపురం గ్రామంలో తప్పనిసరిగా బసవతారకం క్యాన్సర్ని ఇన్స్టిట్యూట్ ద్వారా మనం సేవలందిందామని వారికి నిర్ణయం తీసుకోవడం దానికి సహకరిస్తామని మేము కూడా చెప్పడం స్క్రీనింగ్ రెండు రోజులు గాని,మూడు రోజులు గాని ఇక్కడ క్యాంపు నిర్వహించి మూడు నాలుగు నెలల పాటు స్క్రీనింగ్ టెస్ట్ అన్ని ఉచితంగా చేసి ఆ స్క్రీనింగ్ లో ఎవరికైనా క్యాన్సర్ పాజిటివ్ ఉందని తెలినట్లయితే వారికి ఆరోగ్యశ్రీ ద్వారా గాని, ఆరోగ్యశ్రీ సంబంధం లేకుండా ఉచితంగా గాని వైద్యం ఇవ్వడానికి బలభద్రపురం సచివాలయం-2 దగ్గర రెండు రోజులు పాటు క్యాంపు నిర్వహించడం



జరుగుతుంది. అదే విధంగా వారికి నేనొక విజ్ఞప్తి కూడా చేశా, ఏదైతే సర్వైకల్ సంబంధించి ఒక వ్యాక్సిన్ అందుబాటులో ఉంది అందులో ఇప్పుడున్న లేటెస్ట్వేరియంట్ఇంజక్షన్దాదాపుగారూ.10,000/- నుండి రూ.12000/- ఖర్చు అవుతుంది.దాన్ని మనం ఏదైనా అందించగలుగుతామన్నప్పుడు వారు కూడా మేము మెడికల్ కంపెనీస్ తో మాట్లాడి 50% కిఇచ్చేలాచూస్తాం అన్నారు.దాన్ని మేము చంద్రబాబు నాయుడు గారు పెట్టిన పి4 కార్యక్రమంలో ఇన్వాల్వ్ చేసి ఇక్కడ స్థానికంగా ఉన్న సిఎస్ఆర్ ఫండ్స్ కూడా దానికి జోడించి కనీసం మన నియోజకవర్గం ఉంది మన ఎవరికి సంబంధం లేదని కాకుండా నియోజకవర్గ వ్యాప్తంగా ఎక్కడ క్యాన్సర్ కు సంబంధించిన అనుమానాలు ఉన్న గతానికి భిన్నంగా ఇవాళ ఒక బ్లడ్ శాంపిల్ తీసుకొని ఆ బ్లడ్ శాంపిల్ టెస్ట్ చేయడం ద్వారానే భవిష్యత్తులో క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందా లేదా అని కూడా నిర్ధారణ చేసే విధంగా ఇవాళ టెక్నాలజీ డెవలప్ అయింది అవన్నీ రేపు రెండు రోజులు సోమవారం, మంగళవారాలు ఇక్కడ అందుబాటులో ఉంటాయి. ఈ గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామస్తులు అందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోమని సందర్భంగా మీ అందరికీ సాధారంగా విజ్ఞప్తి చేస్తా ఉన్నా. ఎవ్వరు ఆందోళన గురి కావాల్సిన అవసరం లేదు, మనకు అనారోగ్యం ఉంటే అనారోగ్యం బాగు చేయించుకోవడం ద్వారా ఆరోగ్యంగా తయారైతే మన ఆస్తులను పరిరక్షించుకుంటాం, మన కుటుంబాలను పరిరక్షించుకుంటాం. ఒకవేళ ఆరోగ్యంగా ఉంటే సంతోషంగా మనం ఉండవచ్చు.అది మనం నిర్ధారణ చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది, మన కుటుంబాలను రక్షించుకోవాలి మన ఆస్తులను సంరక్షించుకోవాలి, మన ప్రాంతాన్ని సంరక్షించుకోవాలి, ఆరోగ్యం సంరక్షించుకోవాలి.దీనివల్ల ఏదో ఒక కుటుంబాలలో వస్తే సామాజిక సిగ్మా వస్తుంది, ఆస్తులు విలువ తగ్గిపోతుంది అనే భయాందోళన ఒక వైద్యుడు ప్రచారం చేయడం అనేది చాలా దుర్మార్గం.ఆయన హయాంలో ఇక్కడ ఇలాంటి ఇబ్బందున్న దానిపైన ఏ రోజు దృష్టి సారించని వ్యక్తి. ఇవాళ ప్రభుత్వం దానిపైన ప్రత్యేక దృష్టి సారిస్తే దానికి వేరే వేరే ఆలోచనలో ఆపాదించి ఈ విధంగా ప్రజలను ఇబ్బంది పెట్టడం సరైన విధానం కాదు. మా ఉద్దేశం ఒకటే అందరూ ఆరోగ్యంగా ఉన్నారని మనం నిర్ధారించగలిగితే అంతకన్నా సంతోషం ప్రభుత్వానికి మరొకటి ఉండదు. ఒకవేళ ఎవరికైనా కొంతమందికి అనారోగ్యం ఉందంటే దాన్ని రూపుమాపడం కోసం కృతనిచ్చయంతో ఉంది. ఆ విషయాన్ని ప్రజలందరూ అర్థం చేసుకొని బసవతారకం క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ భారతదేశంలోనే ముంబై టాటా మెమోరియల్ తర్వాత అతిపెద్ద సంస్థ ఈ క్యాన్సర్ రంగంలో అటువంటి సమస్యకు సంబంధించిన వారు మన దగ్గరికి వస్తా ఉన్నారు కాబట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోమని మీ అందరికీ సెలవిచ్చారు కోరుకుంటూ ఆ రెండు రోజులు కార్యక్రమం వాళ్ళు మెడికల్ మొబైల్ వ్యాన్ కూడా వస్తాయి అన్ని విధాల పరీక్షలు చేసి స్క్రీనింగ్ చేసి నిర్ధారణ పరీక్షలు మొదటగా చేయడం జరుగుతుంది. అన్ని గ్రామాల్లో ఉన్న వ్యక్తులు కూడా ఈఅవకాశాన్నివినియోగించుకునేలాగాసహకరించమ ని సవినయంగా కోరిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.ఈ కార్యక్రమంలో ఎంపీపీ, బిక్కవోలు మండలం ఎన్డీఏ నాయకులు, బలభద్రపురం గ్రామ ఎన్డీఏ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాచర్ల లో ఘనంగా జరిగిన 11వ బ్లాక్ ఎంపీపీ స్కూల్ ఆధునీకరణ పునః ప్రారంభ వేడుకలు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే సీఎం చంద్రబాబు లక్ష్యం : ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి





**జనసముద్రంన్యూస్, మాచర్ల, సెప్టెంబర్ 12:**

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే చంద్రబాబులక్ష్యమనిమాచర్లశాసనసభ్యులుజూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు.

శుక్రవారం పట్టణంలోని 30వ వార్డులో ఉన్న 11వ బ్లాక్మండలపరిషత్ప్రాథమిక పాఠశాల ఆధునికరణ పునః ప్రారంభ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అన్నిసౌకర్యాలతోకూడినవసతులు అందుతున్నాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనం,దుస్తులు, బ్యాగులు అదేవిధంగా తల్లికి వందనం పేరుతో ప్రతి ఒక్కరి తల్లుల ఖాతాల్లో రూ 15,000 లు జమ చేయడం జరుగుతుందన్నారు. శిథిలావస్థలో ఉన్న 11వ బ్లాక్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను బాగు చేసి దేవాలయంగా తీర్చిదిద్దిన హెచ్ఎం కామిరెడ్డి విజయలక్ష్మి పండిట్, కిరీటిరెడ్డిని ఆయన అభినందించారు.

ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయురాలు కామిరెడ్డి విజయలక్ష్మి పండిట్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. మూడు నెలల క్రితం ఆ పాఠశాల హెచ్ఎం గా బాధ్యతలు చేపట్టారు. పాఠశాల పూర్వపు పరిస్థితిని చూసి చలించిన ప్రధానోపాధ్యాయురాలు తన కుమార్తె గాదె వేళాంగిణి విజయకీర్తి పేరుతో సుమారు 3 లక్షల రూపాయల పైచిలుకు ఖర్చుపెట్టి పాఠశాలనుఆధునీకరించిటాయిలెట్లునిర్మించి,తరగతి గదులకు,పాఠశాలకు,రంగులు వేయించి, జండా దిమ్మెను నిర్మించి, పాడైపోయిన ఫ్లోరింగ్ ను బాగు చేయించి, మొక్కలు నాటించి నూతన దేవాలయంగా తీర్చిదిద్దారు.ఈ కార్యక్రమం మదర్ తెరిసా సేవా సంస్థ అధ్యక్షులు గాదె కిరీట్ రెడ్డి స్వయంగా గత మూడు నెలల నుండి పర్యవేక్షిస్తూ ఈ పనులను పూర్తి చేశారు.శుక్రవారం జరిగిన పునః ప్రారంభ వేడుకలకు ముఖ్యఅతిథిగా మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఏ. రామలింగారెడ్డి, డాక్టర్ గుర్రం రాజశేఖర్ రెడ్డి, ఎంఈఓ లు డి. జ్యోతి, అల్లి సురేష్, ఆర్సిఎం చర్చి ఫాదర్ జె. బాలస్వామి, సీనియర్ జర్నలిస్ట్ మాగులూరి రాంబాబు, 30,31 వ వార్డు టిడిపి ఇన్చార్జీలు మాచర్ల బాబు, కంభంపాటి దానం బాబు, లయన్స్ క్లబ్ పూర్వపు అధ్యక్షులు బచ్చు సుబ్బారావు, కూనిశెట్టి వెంకటేశ్వర్లు, హెచ్ఎంలు కంభంపాడు మాచర్ల జిల్లా పరిషత్ హై స్కూల్

హెచ్ఎంలు విజయ కుమారి, ఉషారాణి, విశ్రాంత ఉపాధ్యాయులు ముత్యాల పాపిరెడ్డి, అందుగుల చంద్రయ్య, పల్నాటి నరసింహారావు, రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి, పలు పాఠశాలలఉపాధ్యాయినిఉపాధ్యాయులు,తల్లిదండ్రు లు, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా విద్యార్థులు అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలను నేర్పించిన టీచర్లు భవాని, మాధవి, రజినీకాంతం, చరిత లను అభినందించారు.

## అక్షర ఆంధ్ర వాలంటీర్ల టీచర్లకు శిక్షణ కార్యక్రమం

**దొనకొండ సెప్టెంబర్ 12 జనసముద్రంన్యూస్, :**

మండలంలో స్థానిక వెలుగు కార్యాలయంలో అక్షర ఆంధ్ర సంబంధించి వాలంటీర్లు టీచర్ల కు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది

ఈ శిక్షణకు స్థానిక ఏపిఎం జి వెంకటేశ్వర్లు అధ్యక్షులు వహించి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు అక్షరాంధ్ర కార్యక్రమాన్ని కి శ్రీకారం చేపట్టడం జరిగింది.

ఈ సందర్భంగా అడల్ట్ ఎడ్యుకేషన్ సూపర్వైజర్ ఎన్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ

ఈ అక్షర ఆంధ్ర పథకంలోభాగంగా దొనకొండ మండలంలో మహిళలు & పురుషులు నిరక్షరాశు లను అక్షరాసులుగా మార్చుటకు మొదట విడతగా 3651 ఇందులో వెలుగు డిపార్ట్మెంట్ కి సంబంధించి మహిళలకు 3102 మంది కాగా ఎన్ఆర్ఈజీఎస్ డిపార్ట్మెంట్ కు 549. మొదటి విడత రాత్రిపూట తరగతు నిర్వహించాలని తెలియజేయడం జరిగింది

ఈ సమావేశాన్ని ముఖ్య అతిథులు మండల స్థానిక ఎంపీడీవో ఎస్ ఎం డి దావుద్ మాట్లాడుతూ ఇల్లాలు చదువు ఇంటికి వెలుగు కనుక ప్రతి మహిళ అక్షరాసులుగా మలుచుకోవాలని.. తెలియజేశారు

ఎంఈఓ డిపార్ట్మెంట్ కి సంబంధించి స్థానిక హై స్కూల్ హెడ్మాస్టర్ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతి మహిళా చదువుకుంటేనే తమ బిడ్డలను మంచి





చదువు చదివించగలుగుతుందని కనుక ప్రతి మహిళ అక్షరాస్యులు గా మారాలని తెలియజేశారు

ఐ సి డి ఎస్ డిపార్ట్మెంట్ కు సంబంధించి సుభాషిని మేడం మాట్లాడుతూ... పిల్లలు పెంపకం విషయంలో వాళ్ళ ఆరోగ్య విషయాల్లో మహిళలు చదువు పట్ల జ్ఞానం కలిగి ఉంటేనే గాని పిల్లలను క్రమమైనటువంటి పద్ధతులు పెంచుకుంటూ ఉంటారని తెలియజేశారు..

ఈ సందర్భంగా మండల సమైక్య అధ్యక్షురాలు నళిని వైలెట్ మాట్లాడుతూ గ్రూపులో ఉన్న ప్రతి మహిళ తప్పనిసరిగా ఆర్థిక లావాదేవీలు తెలుసుకోవాలంటే ఖచ్చితంగా చదువు పట్ల అవగాహన కలిగి ఉండాలని అలాగే ఆర్థిక లావాదేవీలు పట్ల అవగాహన ఉంటుందని తెలియజేశారు...



ఈ సందర్భంగా స్థానిక ఏపీ వారు మాట్లాడుతూ చదువు అనేది ప్రతి మనిషికి మూడో కన్ను అని ప్రతి ఒక్కరూ చదువుకున్నట్లయితే మంచి ఆలోచన మంచి జ్ఞానము తో పిల్లల్లో ఏ స్థాయిలో పెంచుకోవాలో ఉన్నత స్థాయిలో తీసుకురావడంలో మహిళ కీలక పాత్ర పోషిస్తుందని , అంతేకాకుండా కుటుంబ ఆర్థిక వ్యవహారాల్లో ఒక ప్రణాళిక బద్ధంగా నిర్వహించుకునీ , గ్రూపులలో ఉండి పొదుపు చేసుకోవటము లోనులు తీసుకోవటము తిరిగి చెల్లించడము తీసుకున్న లోన్లు లోటు పాట్లు తెలుసుకోవడం తద్వారా ఆ కుటుంబము ఆర్థికంగా బలవపేతం అవుతుందని తెలియజేశారు.

ఈ మీటింగ్ కు స్థానిక సీసీలు గురవయ్య ,కోటేశ్వరరావు వివో ఏ లు 29 గ్రామ సంఘాల నుండి వాలంటీర్లు టీచర్లు పాల్గొన్నారు..

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# నర్సరావుపేట లో ఈనెల 15న అమరజీవి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 12,
పల్నాడు జిల్లా, నరసరావుపేట

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి ప్రముఖ పార్లమెంటేరియన్ అమరజీవి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ జరుగును. ఈ సభలో లౌకికవాద వామపక్ష పార్టీలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొని నివాళులర్పించ వలసిందిగా సిపిఐ జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ శుక్రవారం నాడు నరసరావుపేట లోని సిపిఐ కార్యాలయంలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో కోరారు. ది:15-09-2025 తేదీన సోమవారం నాడు ఉదయం 10 గంటలకు శివుని బొమ్మవెనుకరోడ్డులోశ్రీవెంకటేశ్వరకళ్యాణమండపం పట్టాభిరామ దేవస్థానం నందు జరుగును.

సంస్మరణసభలోసిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, నరసరావుపేట పార్లమెంటు సభ్యుల లావు శ్రీకృష్ణదేవరాయలు , సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు , స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చదవాల అరవింద్ బాబు, మాజీమంత్రివర్యులుచిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు , మాజీ మంత్రివర్యులు కాసు వెంకటకృష్ణారెడ్డి , జిల్లా జిడిసిసి బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు ,సిపిఎం జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ , టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ , ప్రముఖ న్యాయవాది సీజే ప్రతాప్ , జనసేన రాష్ట్ర నాయకులు సయ్యద్ జిలాని, టిడిపి రాష్ట్ర నాయకులు నల్లపాటి రాము ,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి. అలెగ్జాండర్, వైసీపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , ఎం సి పి ఐ యు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ రెడ్ బాష , సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి తోట ఆంజనేయులు, పిడిఎం రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వరరావు గారు, నల్లపాటి రామారావు, తదితర లౌకికవాద రాజకీయ పార్టీలు వామపక్ష నాయకులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొని ప్రసంగిస్తారు. కావున అందరు పాల్గొనవలసినదిగా కోరుతున్నాము అని తెలిపారు.

ఈ పత్రికా విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, షేక్ హుస్సేన్, సత్యనారాయణ రాజు, ఉప్పలపాటి రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ కృషితో నేపాల్ నుంచి స్వస్థలాలకు తెలుగు ప్రజలు

## రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి డా. మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 12

తెలుగు వారికి ఆపద అనే పదం వినబడితే చాలు నన్ను దాటి వారిని టచ్ చేయాలనే విధంగా ఆపదకే అడ్డుగా నిలిచారు నారా లోకేష్

నేపాల్ లో జరుగు తున్న మారణోమంలో తెలుగు వారు ఉన్నారని తెలియగానే ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయ కుండా స్పందించారు.

అనంతపురం పర్యటన ను రద్దు చేసుకుని, ఉదయాన్నే హుటాహుటిన సచివాలయానికి చేరుకున్నారు.రియల్ టైం గవర్నెన్స్ సెంటర్ వార్ రూమ్ ను కమాండ్ కంట్రోల్ రూమ్ గా మార్చి సహాయక చర్యలను వేగవంతం చేశారు.లి

బాధితులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ఎక్కడెక్కడ ఉన్నారో లొకేషన్ కోఆర్డినేట్లతో సహా మ్యాప్ సిద్ధం చేయించారు.

ఢిల్లీ లోని ఏపీ భవన్ లో అత్యవసర హెల్ప్ లైన్ ఏర్పాటుచేయడం,చిక్కుకుపోయినప్రజలకు ఆహారం, నీరు, వసతి సదుపాయాలు కల్పించేలా చూశారు.

మానవీయ స్పందన, తమ ప్రజల పట్ల ప్రభుత్వానికిఉన్న బాధ్యతను లోకేష్ చాటి చెప్పారు.

కేంద్రం అండతో.. సమన్వయంతో ఈ ఆపదలో ఉన్న ఒక్కొక్కరినీ సురక్షితంగా రక్షించడానికి లోకేష్



గారు పక్కా వ్యూహంతో ముందుకు కదిలారు.

నేపాల్లో జరుగుతున్న అల్లర్లలో చిక్కుకున్న సుమారు 215 తెలుగు ప్రజలను సురక్షితంగా తిరిగి తీసుకురావడంలోలోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారు.

తెలుగువారికి అండగా...

ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారికి ఎప్పుడు ఎక్కడ ఆపద వచ్చినా ఆదుకోవడంలో తెలుగుదేశం పార్టీ ముందుంటుందన్న విషయం నారా లోకేష్ ద్వారా మరోసారి స్పష్టమైంది.

నేపాల్ లో తెలుగువారు చిక్కుకున్నారని తెలిసిన మరుక్షణమే అనంతపూర్ పర్యటన రద్దు చేసుకుని ఆగమేఘాల మీద అమరావతికి వచ్చి ఆఖరి ప్రయాణికుడి వరకు స్వస్థలాలకు తీసుకువచ్చే బాధ్యతలు తీసుకున్నారు.

కంబోడియా సైబర్ స్కామ్ (జూన్ 2025) కంబోడియా లో మోసపూరిత ఉద్యోగ ఆఫర్లతో చిక్కుకున్న మీసాల ఆది బాబు వంటి తెలుగు యువకులను రక్షించడంలో లోకేష్ కృషి చేశారు.

నేపాల్ లో తెలుగువారు చిక్కుకుంటే జగన్ రెడ్డి నుంచి కనీస స్పందన లేదు. మానవతాదృక్పథంతో కూడా వ్యవహరించలేదు.

గతంలో ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకుపోయిన తెలుగువారిని తీసుకురావడంలో, గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయినవారిని స్వదేశానికి తీసుకురావడంలో . రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు కీలకపాత్ర పోషించారు.

ఇప్పుడు నేపాల్ నుంచి తెలుగువారిని సురక్షితంగా తీసుకురావడం జరిగింది.

రాష్ట్ర రవాణా యువజన క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

# అభివృద్ధి పనులకు భూమి పూజ జువ్వాడి నర్సింగరావు

( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ 17వ వార్డు గంగంపేట.కాగజ్ పుర. ఉర్దూ మీడియం పాఠశాలకు అదనపు తరగతి గదుల నిర్మాణం బాత్రూం టాయిలెట్స్ ఇతర అభివృద్ధి పనుల కోసం స్పెషల్ డెవలప్మెంట్ నిధుల నుండి 49 లక్షల రూపాయల మంజూరు చేయించారు అందుకు సంబంధించిన అభివృద్ధి పనులను శుక్రవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు టెంకాయ కొట్టి పనులు ప్రారంభించారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ విద్యా వైద్యం క్రీడల పట్ల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోందని అందులో భాగంగానే విద్యార్థులకు సౌకర్యంగా ఉండేందుకు అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ చేపట్టడం జరిగిందన్నారు కోరుట్ల నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందంటే అది కేవలం స్వర్గీయ రత్నాకర్ రావు కృషి ఫలితమేనని అన్నారు

గడిచిన పది సంవత్సరాలు బిఆర్ఎస్ పాలనలో కోరుట్ల నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి శూన్యమన్నారు

గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కోరుట్ల పట్టణానికి కేవలం 70 ఇండ్లు మాత్రమే మంజూరు చేయడం జరిగిందని అది కూడా కేవలం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకి కట్టబెట్టారన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ ఏర్పడిన తర్వాత కోరుట్ల పట్టణానికి 502 ఇండ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు అయిన లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు ఎవరు త్వరగా చేపడితే వారికి పదివేల రూపాయలు బహుమతిగా అందజేస్తానని తెలిపారు కాంగ్రెస్ పార్టీ అంటేనే గరీబోళ్ల పార్టీ అని అన్నారు గడచిన 20 నెలల వ్యవధిలో కోరుట్ల నియోజకవర్గానికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఇప్పటివరకు నాలుగు కోట్ల రూపాయలు అనారోగ్య సమస్యల వల్ల బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది వైద్యానికి అయిన వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందజేయడం జరిగిందన్నారు కావున విద్యార్థులకు ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానన్నారు కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్





జువ్వాడి నర్సింగరావు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్. మౌలానా మజార్. 17 వ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏఆర్ అక్బర్. సోగ్రాబి. కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఉర్దూ మీడియం పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు స్థానిక మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు

# మల్కాజిగిరి రిజిస్ట్రేషన్ కార్యాలయం బోడుప్పల్ కి తరలించడం సబబు కాదు

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 12

మల్కాజ్గిరి డాక్యుమెంట్ రైటర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే సమీకృత నూతన భవనాల నిర్మాణము బోడుప్పల్లో చేయాలని అందులోని భాగంగా కాప్రా ఘట్కేసర్ నారపల్లి ఉప్పల్ సబ్ రిజిస్టర్ కార్యాలయం తో పాటు మల్కాజ్గిరి రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని కూడా సమీకృత భవనంలో బోడుప్పల్ కు తరలించాలని తెలియజేసిన విషయంపై నేడు దస్తావేజు లేఖరులు న్యాయవాదులు సంయుక్తంగా నిరసన కార్యక్రమం ఏర్పాటు చేసుకోవటమే కాకుండా సొంత భవనంలో కొనసాగుతున్నమల్కాజ్గిరి రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని మరల బోడుప్పల్ కు మార్చటం ఎంత మటుకు సబవని, రిజిస్టర్ కార్యాలయాన్ని నమ్ముకొని 40 మంది దస్తావేజు లేఖరులతో పాటు న్యాయవాదులు వారిపై ఆధారపడ్డ పూర్తిగా 200 మంది కుటుంబ సభ్యులు వీధిన పడతారని తద్వారా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ సమీకృత భవన నిర్మాణంలో మల్కాజ్గిరిరిజిస్ట్రేషన్కార్యాలయాన్నిపొందుపరచవద్ద



ని ఇప్పుడు కొనసాగుతున్న ప్రభుత్వ భూమి అయినా వాజ్పేయి నగర్ మల్కాజిగిరి మండలంలోని కొనసాగే విధంగా దయతల్చాలని నేడు దస్తావేజు లేఖరులుప్రభుత్వాన్ని మీటింగ్ ద్వారా వేడుకున్నారు. తదనంతరము మల్కాజ్గిరి రిజిస్టర్ గారికి వినతి పత్రాన్ని అందరూ సమర్పించి తమ గోడుని పై అధికారులకు తెలియజేయాలని తెలియజేశారు.

పాల్గొన్నవారు మల్కాజ్గిరి డాక్యుమెంట్ రైటర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వి లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి చేకొండ నరేష్ బాబు ఉపాధ్యక్షుల వారు వంశీ సుందర్ మహిళా అధ్యక్షురాలు కుమారి ఉపాధ్యక్షులు సుందరి ట్రెజరర్ ఈశ్వర్ కోశాధికారి నజీర్ న్యాయవాదులు రంజిత రామ్ రెడ్డి రమణమూర్తి ఫారోక్ శ్రీధర్ నాయుడు, కృష్ణ పాండియన్ రూప సుధీర్ సాయి నరేష్ చింటూ అలియాస్ రాజశేఖర్ కృష్ణ చలాన్ ఉడత నవీన్ జనార్దన్ దుర్గాభవాని రాజు వైశ్య శ్రీను సాయి శ్రీనివాస్ శ్రీకర్ సంతోష్ జైన్ సుమన్ నన్ను ఉపేందర్ రెడ్డి మరియు వాజ్పేయి నగర్ బస్తీ నివాసితుడు చర్లపల్లి మనోజ్ చారి రందీర్ యాదవ్ సంతోష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# పెగడపల్లి తాసిల్దార్ పై లైంగిక వేధింపుల కేసు నమోదు

జగిత్యాల సెప్టెంబర్ 12 జనసముద్రం జిల్లా ప్రతినిధి

జగిత్యాల జిల్లా పెగడపల్లి తాసిల్దార్ పై జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్లో లైంగిక వేధింపుల కేసు నమోదు చేశారు. కాగా గత మూడు రోజుల క్రితం నూకపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల విచారణలో తహశీల్దార్ తో కలిసి పాల్గొన్న జగిత్యాల కు చెందిన ఓ లేడి అధికారి తనను తహశీల్దార్ వేధించినట్లు జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

# డా తులసి రమణా చార్యుల ను సత్కరించిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం బృందం

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 12



మల్కాజిగిరి ఈస్ట్ ఆనంద్ బాగ్ నివాసి కవి రచయిత ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం అర్చకులు గా విధులు నిర్వహిస్తున్న తులసి వెంకట రమణా చార్యులు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పి హెచ్ డి పరిశోధన పూర్తి చేసి డాక్టరేట్ పొందిన తులసి వెంకట రమణా చార్యులను ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎ బి రవీంద్ర రెడ్డి ప్రధానార్చకులు ముడుంబై వేంకట రమణా చార్యులు ఆలయ క్లార్క్ సంద్ర సుధాకర్ ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సానాధి శంకర్ భక్తులు వెంకటాచారి, కృష్ణారెడ్డి,శ్రీనివాసాచారి, బాలు తదితరులు అభినందనలు తెలియజేశారు.

# ఇసుక ట్రాక్టర్ల సీజ్ కేసు నమోదు



జనసముద్రం న్యూస్, చిన్న శంకరంపేట మండలం,
సెప్టెంబర్ 11, మెదక్ జిల్లా:

చిన్నశంకరంపేట మండలం ధర్పల్లి గ్రామ శివారులో ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్ఐ నారాయణ గౌడ్ శుక్రవారం తెలిపారు.

విశ్వసనీయసమాచారంతో దాడులు నిర్వహించామని పట్టుకున్న ట్రాక్టర్లను ఠాణాకు తరలలించి ట్రాక్టర్లను యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నారాయణ గౌడ్ తెలిపారు.

# కోతకు గురైన తవక్లాపూర్ రోడ్డును పరిశీలించిన ఏఐవైఎఫ్

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 12: డిండి :

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలంలోని నగరా దుబ్బాతండా,తవక్లాపూర్ మధ్యన కోతకు గురైన మట్టి రోడ్డును అఖిలభారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం పరిశీలించారు.తవక్లాపూర్ గ్రామం నుండి డిండి మండల కేంద్రానికివెళ్లే ఉన్న చిన్నపాటి మట్టి రోడ్డు కాస్త భారీ వర్షానికి కోతకు గురై ప్రమాదకరంగా తయారైందని,ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి బిటి రోడ్డును నిర్మించాలని ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యనమల నవీన్ డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ గత సంవత్సరం నియోజకవర్గ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ను విన్నవించగా మట్టి పోయించి,గుంతలు లేకుండా చేయించడం జరిగిందని తెలిపారు.గురువారం కురిసిన భారీ వర్షానికి రోడ్డు కోతకు గురై వాహనదారులకు ప్రమాదకరంగా తయారయిందని తెలియజేశారు.



ప్రయాణికులకు,స్కూల్ విద్యార్థులునిత్యం ఈ రోడ్డు మార్గాన్నే ప్రయాణిస్తుంటారు, ఎలాంటి ప్రమాదం జరగకముందే ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో ఏఐవైఎఫ్ డిండి మండల అధ్యక్షులు ఎలమినేటి నరేష్,తవక్లాపూర్ గ్రామశాఖ సహాయ కార్యదర్శిఎండీ.ఆదిల్,కడారిఅంజి,నూనెనాగరాజు,నూత నగంటి అంజి తండా వాసులు పాల్గొన్నారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram


# లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్:12**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 13న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం రాజేందర్ కోరారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కక్షిదారులు తమ వివాదాలను సామరస్యంగ త్వరగ పరిష్కరించుకోవడానికి జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు రాజీకి వచ్చే సివిల్ క్రిమినల్ వివాహ బంధానికి సంబంధించిన కేసులు చెక్ బౌన్స్ కేసులను పరిష్కరించుకోవచ్చునిసమయముడబ్బు ఆదా అవుతుందని తెలిపారు

# డిప్యూటీ తహసీల్దార్ గారికి వినతి పత్రం అందించిన యాదవుల సంఘం నేతలు

**మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 12**



నేరేడు మెట్ యాదవ సంఘం ఆధ్వర్యంలో మల్కాజ్ గిరి మండల డిప్యూటీ తహసీల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది నేరేడు మెట్ గ్రామంలో దాదాపు రెండు వందల మంది యాదవులు గేదెలు ఆవులను పెంచి కుల వృత్తి అయిన పాడి పాలు వ్యాపారం చేస్తూ బ్రతుకుతున్నారు పేద యాదవ కుటుంబ లాకు గేదెలు ఆవులను కట్టేందుకు కొట్టాలు దొడ్లు లేక రోడ్ల పై కట్టేయడంతోస్తానికప్రజలకుఇబ్బందులుఎదురవుతున్నాయి పశువుల వ్యర్థాలతో అందరికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి పశువుల వ్యర్థాలతో కుప్పలు గా వేస్తె మున్సిపల్ వారితో ఇబ్బందులు ఎదురవుతున్నాయి రజలకు దోభి ఘాట్ లకు ప్రభుత్వం రెండు ఎకరాల భూమిని కేటాయించినట్లు పేద యాదవులు ఒకే చోట గేదెలు ఆవులను కట్టేందుకు మల్కాజ్ గిరి మండలం పరిధిలో నీ సర్వే నంబర్:101,102, మరియు సర్వే నంబర్:222,278, ప్రభుత్వ భూమిని కేటాయించటం తో గేదెలు ఆవులను ఒకే చోట కట్టేసుకుని దొడ్లు ఏర్పాటు చేసుకుని పశువుల వ్యర్థాలతో గోబర్ గ్యాస్ కేంద్రం ఏర్పాటు చేసుకునేందుకు పేద యాదవ కుటుంబ లాకు జీవనోపాధి చూపించుట కు సర్వే నంబర్:101,102, మరియు సర్వే నంబర్:222,278, ప్రభుత్వ భూమిని కేటాయించ గలరని మనవి చేస్తూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలోనేరేడు మెట్ యాదవ సంఘం నాయకులు పూలపల్లి సుందర్ యాదవ్. మారబోయిన శ్రీనివాస్ యాదవ్. కసరబోయిన సతీశ్ యాదవ్. పొనగంటి హరి కృష్ణ యాదవ్. అఊర్ల మోహన్ యాదవ్. కడారి ఎల్లేష్ యాదవ్. తదితరులు పాల్గొన్నారు

# ధైర్య సాహసాలతో ప్రాణం కాపాడిన సీఐ పులి రమేష్,ఎస్ఐ ప్రవీణ్ కుమార్



- ఎల్కతుర్తి మండలం గోపాల్పూర్ తాళ్లవాగు బీభత్సం.
- ఎల్కతుర్తి సీఐ,ఎస్ఐ వెంటనే స్పందించి గాజుల రాకేష్ ప్రాణాలు కాపాడారు.

**జనసముద్రం న్యూస్ 12 సెప్టెంబర్ 2025.**

ఎల్కతుర్తి మండలం గోపాల్పూర్ గ్రామానికి చెందిన వ్యక్తి గాజుల రాకేష్ సుమారు 38 సంవత్సరాలు హుజురాబాద్ మౌంటసరి స్కూల్లో పనిచేస్తున్నాడు సుమారు రాత్రి 3.30గం ప్రాంతంలో పని ముగించుకుని తిరిగి ఇంటికి వెళుతుండగా గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి గోపాల్పూర్ తాళ్లవాగు బీభత్సంగా ప్రవహిస్తుండగా దాన్ని దాటి ఇంటికి చేరాలి అని ఆలోచనతో ప్రయత్నించి మూడో పిల్లర్ దాకా వెళ్ళాడు. ఆ వేగానికి తట్టుకోలేక బ్రిడ్జిపై పిల్లర్లు పట్టుకొని అరుపులు కేకలు వెయ్య సాగాడు అటునుండి అరుపులు వినిపిస్తున్నాయని గమనించిన గోపాల్ పూర్ కు చెందిన గ్రామస్తులు బోయినపల్లి కిషన్ రావు అనే వ్యక్తి గమనించి వెంటనే ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ 100 కు డయల్ చేశాడు.

వెంటనే స్పందించిన సీఐ,ఎస్ఐ వెంటనే స్పందించి ఆ రాత్రి భారీ వర్షంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అతన్ని కాపాడి ఒడ్డుకు చేర్చారు.

రాకేష్ వారికి ధన్యవాదాలు తెలిపారు. చెప్పగానే స్పందించి వ్యక్తిని కాపాడినందుకు గ్రామస్తులు ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ఎస్ఐ ప్రవీణ్ కుమార్, కానిస్టేబుల్ బక్కయ్య, వికిల్, రాజులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అకస్మాత్తుగా జన్నారం తాసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ చంద్రయ్య

**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 12**




జన్నారం మండల తాసిల్దార్ కార్యాలయాన్ని మంచిర్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ చంద్రయ్య అకస్మాత్తుగా తనిఖీ చేశారు. శుక్రవారం మండల తాసిల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించి, ధరణి తదితర సేవలను గురించి జాయింట్ కలెక్టర్ మండల తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి ను అడిగి తెలుసుకున్నారు. జెయింట్ కలెక్టర్ మాట్లాడుతూ తాసిల్దార్ కార్యాలయానికి అవసరాల కోసం వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మండల తాసిల్దార్ కార్యాలయం అధికారులకు తెలిపారు.

భూ సమస్యలు తదితర వాటిపై వచ్చే దరఖాస్తుల సకాలంలో పరిష్కరించాలని మండల తాసిల్దార్ అధికారులకు జాయింట్ కలెక్టర్ సూచించారు. పట్టాలు రిజిస్ట్రేషన్ విషయంలో పట్టాదారుల వారి ద్వారా ఎలాంటి తప్పుడు సమాచారం లేకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ మండల తాసిల్దార్ కార్యాలయం అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల డిప్యూటీ తాసిల్దార్ రామ్మోహన్ రావు, భానుచందర్, నాగమణి, మండల తాసిల్దార్ సిబ్బంది, తదితరులు పాల్గోన్నారు.

# ఎల్కతుర్తి పోలీస్ ఏఎస్ఐ శంకర్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు.

**జనసముద్రం న్యూస్ 12 సెప్టెంబర్ ఎల్కతుర్తి మండలం.**






ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామ పరిధిలోని పెట్రోల్ పంప్ సమీపంలో ఎల్కతుర్తి పోలీస్ ఏఎస్ఐ శంకర్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో సరైన వాహన పత్రాలు లేని వాహనదారులకు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేసి వాహనదారులు తగు పత్రాలు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తద్వారా వాహన ప్రమాదాలు జరగకుండా నివారించ వచ్చని వాహనదారులు తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకునేందుకు రోడ్డు భద్రత సూచనలు పాటించి సురక్షితంగా గమ్యస్తానాలకు చేరేందుకు అనుకూలంగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆడిషినల్ కలెక్టర్ కు పుష్ప గుచ్చము తో శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోషియేషన్ సంఘం



**జనసముద్రం న్యూస్ 12 సెప్టెంబర్**

జగిత్యాల జిల్లా ఆడిషినల్ కలెక్టర్ (లోకల్ బాడీ) గా బాధ్యతలు స్వీకరించిన గౌరవ రాజా గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చము అందజేసిన జగిత్యాల జిల్లా తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోషియేషన్ సంఘం సభ్యులు ఈ కార్యక్రమము లో జిల్లా అధ్యక్షులు గాలిపెల్లి అరుణ్ కుమార్,ప్రధాన కార్యదర్శి చిట్యాల భూమయ్య, అసోసియేట్ అధ్యక్షులు రాజేందర్ రావు,ధూస రాజశేఖర్,ప్రచార కార్యదర్శి పంగ రాజేశం, రాష్ట్ర కమిటీ సభ్యులు రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు అర్చన కుమారి, జీపీఓ మహేష్ తదితరులు.

# ఎల్కతుర్తి స్టేట్ బ్యాంకు మేనేజర్ భూక్య దేవ్ సింగ్. జన సురక్ష పథకాలపై అవగాహన కార్యక్రమం.



**జనసముద్రం సెప్టెంబర్ 12,ఎల్కతుర్తి మండలం.**

ఎల్కతుర్తి మండలంలోని వీర నారాయణపూర్ గ్రామంలో శుక్రవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎల్కతుర్తి బ్రాంచ్ మేనేజర్ భూక్య దేవ్ సింగ్ ఆధ్వర్యంలో జన సురక్ష పథకాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామంలోనిప్రజలుపెద్దఎత్తునపాల్గొనగాస్టేట్‌బ్యాంక్ ఆఫ్ఇండియాలో చందాదారులుగా చేరితే వాటి వలన కలిగే ప్రయోజనాలను వివరించారు

ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ భూక్య దేవ్ సింగ్ మాట్లాడుతూ.

అటల్ పెన్షన్ యోజన పథకంలో 60 సంవత్సరాల వయస్సు తర్వాత నెలకు ?1,000 నుండి 25,000 వరకు కనీస హామీ పెన్షన్ వస్తుందని వివరించారు చందాదారుడు మరణించినప్పుడు జీవిత భాగస్వామికి అదే పెన్షన్ లభిస్తుంది అని తెలిపారు సబ్‌స్క్రైబర్ మరియు సబ్‌స్క్రైబర్ జీవిత భాగస్వామి ఇద్దరూమరణించినతర్వాత,నామినీకి అందుతుందని 60 సంవత్సరాల వయస్సు వరకు సేకరించిన పెన్షన్‌సంపదనామినికి చెందుతుందని పేర్కొన్నారు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకంలో 18-40

సంవత్సరాల వయస్సు గల భారతీయ పౌరులకు వయస్సు ప్రమాణాలుమరణం మరియు శాశ్వత పూర్తి వైకల్యం విషయంలో 2 లక్షల ప్రమాద బీమా కవర్ శాశ్వత పాక్షిక వైకల్యానికి 21 లక్షల బీమా కవర్ లభిస్తుందనిఅన్నారు మరో పథకమైన ప్రధానమంత్రి యోజన జీవన్ జ్యోతి కింద భారతదేశంలో 23.84 కోట్ల నమోదులు జరిగాయని ఈ ప్రీమియం ద్వారా 2 లక్షల సరసమైన జీవిత బీమా కవర్ లభిస్తుందని వార్షిక ప్రీమియం, సంవత్సరానికి 2436 చెల్లించాల్సి ఉంటుంది అని తెలిపారు ఈ పథకానికి అర్హులుగా 18-50 సంవత్సరాల వయస్సు గల భారతీయ పౌరులుగా ఉండాలని పేర్కొన్నారు

మండలంలో ఉన్నటువంటి ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని ప్రతి గ్రామానికి మీ ఇంటి వద్దకే వచ్చి బ్యాంక్ సేవలను అందిస్తామని అన్నారు ఆన్లైన్ ద్వారా మోసాలు జరుగుతున్నాయని ఆన్లైన్ మోసాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగస్తులు గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పీజేఆర్ నగర్ షంషీగూడ. నవోదయ కాలనీలో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఆర్కే పూడి గాంధీ




**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 13**

కూకట్పల్లి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పి జె ఆర్ నగర్, శంశిగుడా, నవోదయ కాలనీలలో రూ. 4 కోట్ల 79 లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టబోయే మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్, సీసీ రోడ్ల నిర్మాణం పనులకు మరియు వరద నీటి కాల్వ నిర్మాణము పనులకు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గం మరియు కాలనీ ల అభివృద్దే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం పీ జీ ఆర్ నగర్, శంశిగుడా, నవోదయ కాలనీలలో రూ. 4 కోట్ల 79 లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టబోయే మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్, సీసీ రోడ్ల నిర్మాణం పనులకు మరియు వరద నీటి కాల్వ నిర్మాణము పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగినది అని, సీసీ రోడ్ల పనులకు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, కాలనీ వాసులకు ఉపశమనం లభించింది అని, మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని పి ఏ సి చైర్మన్ గాంధీ అన్నారు.

శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి కై గతంలో గౌరవ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి రూ. 1650 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగినది అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.

ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి మార్గదర్శకంలోమంత్రివర్యులుశ్రీధర్‌బాబుసహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని , శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అగ్రభాగాన నిలబెడుతామని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలిపారు.

మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణము మరియు చిల్డ్రన్ పార్క్ నిర్మాణం చేపడుతున్నామని, నగర్ వాసుల చిరకాల కోరిక త్వరలోనే నెరవేరుతుంది అని, అందరికి ఆమోదయోగ్యమైన ఫంక్షన్ హాల్ ను అన్ని హంగుల తో సకల సౌకర్యాల తో నిర్మిస్తామని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. పేద, మధ్య తరగతి ప్రజలకు ,ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.

ఫంక్షన్‌హాల్‌లోవివాహాదిశుభకార్యాలు,సమావేశాలు, సభలు, చిన్న చిన్న ఫంక్షన్ లు , జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా ఫంక్షన్ హాల్ ఉపయోగపడుతుంది అని పి ఏ సి చైర్మన్ గాంధీ గారు తెలియచేసారు. ఫంక్షన్ హాల్ మరియు చిల్డ్రన్ పార్క్ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ,నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని, ప్రజలకు త్వరలోనే అందుబాటులో కి తీసుకువస్తామని , చిల్డ్రన్ ప్లే ఐటమ్స్ ఏర్పాటు చేస్తాం అని, పార్క్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మిస్తామని, పార్క్ లో ఉదయం ,సాయంత్రం వాకింగ్ కు వచ్చే పిల్లలు ,పెద్దలు , వృద్ధులు సేద తిరడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు, పిల్లలకు ఆటస్థలం ఏర్పాటు చేయడం జరిగినది అని. అందరూ విరివిగా మొక్కలు నాటి పార్కులను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిది అని, కాంక్రీట్ కికారణ్యం లో పార్క్ లు ఎంతగానో ఉపయోగపడతాయి అని, పి ఎ సి చైర్మన్ గాంధీ అన్నారు.

ఫంక్షన్ హాల్ మరియు చిల్డ్రన్ పార్క్ నిర్మాణంల పై అధికారులకు ఎమ్మెల్యే గాంధీ పలు సూచనలు ,సలహాలు ఇవ్వడం జరిగినది. సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మార్గదర్శకంలోశేరిలింగంపల్లినియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని పి ఏ సి చైర్మన్ గాంధీ గారు తెలియచేసారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, సీసీ రోడ్ల వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన, మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని, అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని పి ఏ సి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పి ఏ సి చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది , ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని పి ఎ సి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది.

శేరిలింగంపల్లినియోజకవర్గఅభివృద్ధికి శాయశక్తులా కృషిచేస్తానని,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, ఆల్విన్ కాలనీ డివిజన్ మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని పి ఏ సి చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు.

శంకుస్థాపన చేసిన కార్యక్రమాల వివరాలు మంజూరైన అభివృధి పనుల వివరాలు

1. పి జె ఆర్ నగర్ కాలనీ లో రూ. 3 కోట్ల 18 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణం పనులకు ప్రహారి గోడ నిర్మాణం పనులకు మరియు చిల్డ్రన్ పార్క్ నిర్మాణం పనులకు
2. శంషిగూడ లో రూ. 32 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే వరద నీటి కాల్వ నిర్మాణం పనులకు
3. నవోదయ కాలనీ లో రూ. 1కోటి 29 లక్షల రూపాయల అంచనావ్యయం తో గోవింద్ హోటల్ చౌరస్తా నుండి నవోదయ కాలనీ వరకు సీసీ రోడ్డు నిర్మాణం పనులకు మరియు తులసి వనం నుండి ఉజ్జయినీ మహంకాళి నగర్ వరకు రోడ్డు విభాగిని నిర్మాణం పనులకు పైన పేర్కొన్న సీసీరోడ్ల నిర్మాణం పనులకు,వరద నీటి కాల్వ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు,కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# నారాయణపూర్ ముంపు ప్రాంతాలను పరిశీలించినజిల్లా కలెక్టర్

**జనసముద్రం న్యూస్ కోహెడ సెప్టెంబర్ 12:**
**(కోహెడ ప్రసాదరావు)**



సిద్దిపేట జిల్లా కొహెడ మండలం నారాయణపూర్ ముంపు ప్రాంతాలను జిల్లా కలెక్టర్ హైమావతి శుక్రవారం పరిశీలించారు.

గురువారం రాత్రి కురిసిన వర్షానికి కోహెడ నుండి నారాయణ పూర్ వెళ్ళే రోడ్ లో- లెవెల్ వంతెన పైన నుండి నీరు ప్రమాదకరంగా ప్రవహిస్తున్న ప్రాంతం,నారాయణపూర్ నుండి విజయ నగర్ కాలని వెళ్ళే రోడ్ వెంబడి ఎల్లమ్మ వాగు పైన చెక్ డ్యామ్ మరియు లో- లెవెల్ వంతెన పైన నుండి నీరు ప్రమాదకరంగా ప్రవహిస్తున్న ప్రాంతాలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వరద నీరు ప్రవహిస్తున్న క్యాజువే దాటేందుకు గాను జిల్లా కలెక్టర్ ట్రాక్టర్ పై ప్రయాణించాల్సి వచ్చింది. పరిస్థితిని పరిశీలించిన అనంతరం, రెండు వంతెనలను నీటి ప్రవాహం తగ్గే వరకు మానిటర్ చెయ్యాలని తహసిల్దార్ నీ ఆదేశించారు. నీటి ఉధృతి తగ్గే వరకు రాకపోకలు నిలిపివేయాలని అధికారులకు ఆదేశించారు. ఎవరు కూడావాగుదాటేప్రయత్నంచేయవద్దని అప్రమత్తంగా ఉండాలని స్థానిక ప్రజలకు సూచించారు. అలాగే పాఠశాల మైదానం లో నీరు నిలుస్తున్నట్లు గ్రామస్తులు తెలపగా నీరు నిలవకుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం

## పేదలకు అండ జయన్న ఫౌండేషన్

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 12**

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలంలోని గ్రామంలోని సిర్సపల్లి ,వెంకట్రావుపల్లి గ్రామాల్లో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో 600 పైగా కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 150 మంది కంటి చికిత్స అవసరం నేపథ్యంలో వీరందర్నీ శంకర్ కంటి ఆసుపత్రి హైదరాబాద్ వారి నేతృత్వంలో జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సరిత జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కంటి శుక్రాలు కలిగి ఉండి చిన్నచిన్న కురుపు లు గడ్డలు కలిగి ఉన్న వారిని చికిత్స అవసరమైన వారిని 150 మంది ఎంపిక చేసి వారందరినీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి హైదరాబాద్ కంటి ఆసుపత్రికి పంపిస్తామని తెలియజేశారు.

వీరందరికి జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా ఆపరేషన్ నిర్వహించి అంతేకాకుండా వారికి భోజన సదుపాయం కూడా కల్పించడం జరుగుతుందని జయన్న వ్యవస్థాపక అధ్యక్షులు



గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి తెలియజేశారు. త్వరలో హుజూరాబాద్ నియోజకవర్గం లో గ్రామ గ్రామాన ఉచిత కంటి శిబిరం నిర్వహించి ప్రజలకు కంటి చూపు ప్రసాదించే కార్యక్రమాన్ని చేపడతానని జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తెలియజేశారు. గ్రామ ప్రజలందరూ ఇలాంటి ఉచిత



కంటి శిబిరాన్ని సద్వినియం చేసుకొని చీకటి బతుకులోని వెలుగు నింపుకోవాలని జైపాల్ రెడ్డి తెలియజేశారు.. మొదటి వైద్య శిబిరంలో భాగంగా 4000 మందికి పరీక్షలు నిర్వహించి 700 మందికిపైగా ఆపరేషన్ నిర్వహించి మిగతా వారికి కంటికి సంబంధించిన చుక్కల మందు పంపిణీ చేయడం జరిగిందని జయపాల్ రెడ్డి తెలియజేశారు.. గ్రామానికి చెందిన కంటి పరీక్ష చేయించుకున్న గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు..

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి :

## మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, సెప్టెంబర్ 12:**

గత 70 సంవత్సరాలుగా పల్నాడు ప్రజలు మరి ముఖ్యంగా మాచర్ల,వినుకొండ నియోజకవర్గ ప్రజలు ఎదురు చూస్తున్న వరికపూడిశెల ప్రాజెక్ట్ నిర్మాణ ఆవశ్యకతను నారా చంద్రబాబునాయుడు కి వివరించి ప్రాజెక్టు నిర్మించడానికి 1930 కోట్లు కేటాయించెల చేసిన ఘనత రైతు బాంధవుడు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి కి దక్కిందని అని ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం మాట నిలబెట్టుకున్న వ్యక్తి మా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి కే చెందింది అని యాగంటి వెల్లడించారు. వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణానికి ఇప్పటికే 350 కేటాయించడం జరిగిందని అతి తొందరలో పనులు మొదలుపెట్టి దాదాపు లక్ష ఎకరాలకి నీరు ప్రవహించేలా చేయడమే కాకుండా మన పల్నాడు ప్రాంత ప్రజలకు త్రాగునీరు, సాగునీరు సమృద్ధిగా అందించడమే మా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మరియు కూటమి ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. గత 16 నెలలుగా మాచర్ల నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని దానికి ముఖ్య కారకుడు మా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి అని వెల్లడించారు. మాచర్ల నియోజకవర్గ చదువుకున్న నిరుద్యోగుల కోసం ఇప్పటికే 8 సార్లు జాబ్ మేళా నిర్వహించి దాదాపుగా 3000 మంది నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించిన దార్శినికుడు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి అని వెల్లడించారు. మాచర్ల నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో సిమెంట్ రోడ్లు నిర్మిస్తున్నారని మరియు రైతులు పొలాలకు వెళ్ళుటకు వారి సదుపాయం కొరకు లింకు రోడ్లను నిర్మించిన రైతు బాంధవుడు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి అని మరొక్కసారి గుర్తు చేశారు.

యువ నాయకులు నారా లోకేష్ బాబు నేపాల్ దేశంలో అనుకోని హింసాత్మకమైన పరిస్థితులు తయారైనప్పుడు అక్కడ చిక్కుకున్న మన తెలుగు ప్రజలను రక్షించడానికి ప్రత్యేక విమానాలు పెట్టి యుద్ధప్రాతిపథకంగా తెలుగు ప్రజలను స్వస్థలాలకు చేర్చి తెలుగు ప్రజలకి ఎక్కడ కష్టమొచ్చినా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది అని నారా లోకేష్ బాబుఅది రుజువు చేశారని యాగంటి వెల్లడించారు. ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను నారా లోకేష్ బాబు మరోసారి చాటిచెప్పారని, కాంబోడియాలో మోసపూరిత ఉద్యోగాలతో చిక్కుకున్న యువకులను లోకేష్ కాపాడారు అని, గతంలో తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకున్న తెలుగువారి కోసం నారా చంద్రబాబు నాయుడు సొంత నిధులు కేటాయించి వారిని ప్రత్యేక విమానాలు పెట్టి తెలుగు ప్రజలను మన ఆంధ్ర రాష్ట్రానికి తీసుకువచ్చారని, అలాగే గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న వారిని స్వస్థలాలకు తరలింపులో నారా చంద్రబాబు నాయుడు గారిది కీలకపాత్ర అని యాగంటి వెల్లడించారు. కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా ఉండి వారి ఆస్తులకు, మానాలకు, ప్రాణాలను రక్షించిన వాడే నిజమైన పాలకుడు అని కూటమి ప్రభుత్వం అని మరి ముఖ్యంగా నారా చంద్రబాబు ని,పవన్ కళ్యాణ్ని మరియు నారా లోకేష్ బాబు ని చూసి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బుద్ధి తెచ్చుకోవాలి.

వైసీపీ నాయకులుఅధికారంఅంటే దోచుకోవాలి, దాచుకోవాలి, జనాల్ని హింసించి వాళ్ళ ఆస్తుల్ని కొల్లగొట్టి, వాళ్లని హింసించాలనే భావన వదులుకోవాలని వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, వారి నాయకులకు హితవు పలికారు. గత వైసీపీ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్లు అప్పు చేసిందని, కూటమి పార్టీల అధికారంలోకి వచ్చిన ఏడాదిలో రూ.10లక్షలకోట్లపెట్టుబడులు వచ్చాయని, యువత భవిష్యత్తును బంగారుమయంగా చేసే బాధ్యత కూటమి ప్రభుత్వందే అని, ప్రతి కుటుంబం నుండి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేసే బాధ్యత కూటమిప్రభుత్వానిదిఅనినారా చంద్రబాబునాయుడు వెల్లడించారన్నారు.

'సూపర్ సిక్స్..సూపర్ హిట్'. దసరా పండుగ రోజున ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న 2 లక్షల 90 వేల మంది ఆటో డ్రైవర్లకు 15 వేల రూపాయలు చొప్పున 450 కోట్లు రూపాయలను వాహనమిత్ర కింద వారి అకౌంట్లో నగదు జమ చేయడం

జరుగుతుందని ఇచ్చిన హామీలన్నీ కాకుండా కొత్త సంక్షేమాలు పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజల అభ్యుదయానికి తోడ్పడుతుంది కూటమి ప్రభుత్వం అని,మనసున్నప్రభుత్వంఅనియాగంటిమల్లిఖార్జునరావు విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

# డిండి ఆదర్శ పాఠశాల విద్యార్థుల ఎన్నికల ఉత్సాహం







**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 12: డిండి :**

నల్లగొండజిల్లాగుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల,కళాశాలలో విద్యార్థులకు హెడ్ బాయ్,హెడ్‌గర్ల్స్ఎన్నికలుశక్రవారంఉత్సాహభరితం గా నిర్వహించారు.పాఠశాల ప్రిన్సిపల్ ప్రిన్సిపాల్ డి నారాయణరెడ్డి నేతృత్వంలో విద్యార్థులు నామినేషన్ దాఖలు చేసి పోటీలో పాల్గొన్నారు.బ్యాలెట్ పేపర్ల ద్వారా నిర్వహించిన ఎన్నికల్లో విద్యార్థులే ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్,పోలింగ్ అధికారులుగా వ్యవహరించడం విశేషం.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి మాట్లాడుతూ ఎంపీ,ఎమ్మెల్యే ఎన్నికల వాతావరణాన్ని తలపించేలా ఏర్పాట్లు జరిగాయని, విద్యార్థుల్లోనాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి ఇది మంచి వేదిక అని ప్రశంసించారు.ఓట హక్కు వినియోగాన్ని ఓటర్లుగా నమోదు కావడానికి 18 సంవత్సరాలు నిండిన స్త్రీ పురుష భేదం లేకుండా అందరూ అర్హులేనని, చాలామంది విద్యార్హతలు కలిగినవారునేటిసమాజంలోఓటునువినియోగించుకోవడం లేదని తెలిపారు.ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలనివిద్యార్థులకు సూచించారు.

ఈ ఎన్నికల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు వినియోగించుకున్నారు.ఈ ఎన్నికలలో పాఠశాల స్థాయి మహిళా విభాగంలో 9వ తరగతి విద్యార్థిని గిరమోని నిహారిక,పారియా పురుషుల విభాగంలో ఎండిముజంబీర్,హరీష్,అత్యధికఓట్లతో గెలుపొందారు.

ఇంటర్ స్థాయిలో ద్వితీయ సంవత్సరం విద్యార్థి శ్రీనివాస్, అమ్మాయిల విభాగం పి భవాని అత్యధిక ఓట్లతో మెజారిటీ సాధించింది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి.నారాయణరెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యాంసుందర్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు,చింత బిచ్చయ్య,రమ, శ్రీలత, సుశీల, కోదండ రామారావు, వెంకటేశ్వర్లు,చెన్నయ్య, సోమయ్య, బాలకృష్ణ, కృష్ణ, రాజు,రమేష్,శ్రీను, శ్రీలత , జ్యోతి, రుంషా, విజయ్, సందీప్,ధనలక్ష్మి,విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా పట్టుబడిన : గంజాయి

**జనసముద్రం న్యూస్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

దమ్మపేట మండలం పట్వారి గూడెం గ్రామ శివారులోని దమ్మపేట పోలీసులు భారీగా గంజాయి పట్టుకున్నారు. వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అంతరాష్ట్ర గంజాయి ముఠా సభ్యులు పోలీసులకు పట్టు పడ్డారు.

టయోటా ఇన్నోవా కారులో నకిలీ నెంబర్ ప్లేట్ అమర్చుకొని గంజాయి రవాణా చేస్తూ వెళ్లిన ముఠాను పోలీసులు చాకచౌక్యంగా ఆపి తనిఖీ చేయగా వాహనంలో నాలుగు బస్తాలతో నింపిన 40 ప్యాకెట్లు గంజాయి లభ్యం కాగా మొత్తం 85 కిలోల గంజాయి స్వాధీనం అయింది. రూ. 43 లక్షలు గా అంచనా వేసినట్లు పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో ఒకరు కేంద్ర సాయుధ పోలీస్ దళాల్లో కానిస్టేబుల్ గా పనిచేస్తూ ప్రస్తుతం చెన్నై ఎన్ డి ఆర్ ఎఫ్ బెటాలియన్ లో డిప్యూటేషన్ లో ఉన్నట్లు గుర్తించారు. ఆయనే గంజాయి రవాణాకు ట్రాన్స్పోర్టర్ గా వ్యవహరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



మిగతానలుగురుతమిళనాడుకుచెందినవారుగాగుర్తించారు. ఈ ముఠాకు చెందిన మరో ముగ్గురు పరారీలో ఉన్నారని వారిలో ఒడిస్సా, రాజమండ్రి, తమిళనాడు కు చెందిన వారు ఉన్నారని వెల్లడించారు. వారిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. త్వరలోనే వారిని పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

# రాత్రి కురిసిన భారీ వర్షాలకు డ్రైనేజీలో ఇరుక్కున్న లారీ



**జనసముద్రం న్యూస్ 12 సెప్టెంబర్ 2025.**

ఎల్కతుర్తి మండల కేంద్రంలో నిన్న రాత్రి కురిసిన భారీ వర్షాలకు వరంగల్ నుండి వస్తున్నటువంటి లారీ సరియైన దారి సూచికలు చూపించే సైన్ బోర్డ్స్ లేని కారణంగా వర్షంలో ప్రయాణిస్తూ రోడ్డు పక్కన ఉన్న డ్రైనేజీ గుంతలో ఇరుక్కున్నది ట్రాఫిక్కు అంతరాయం కలిగి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు ఎలుకదుర్తి మండల కేంద్రంలోని ప్రజలు రోడ్డు విస్తరణలో భాగంగా సైన్ బోర్డ్స్ లేని కారణంగా దారి సరిగా తెలియక వాహనదారుడు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేశారు సంబంధిత అధికారులు త్వరగా చర్యలు తీసుకొని సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేసి వాహనదారులకు సహకరించ సహకరించగలరని మనవి చేస్తున్నారు.

# రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 12 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

గోపాలపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కూచిపూడి ఉదయ భాస్కర్ కి నూతనముగా ఎన్నికైనరాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ గా శుక్రవారం నాడు ప్రమాణ స్వీకారం మహోత్సవంలో పురపాలక శాఖ మంత్రి నారాయణ మరియు రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మిరెడ్డి పట్టాభి తో కలిసి కూచిపూడి ఉదయభాస్కర్ , గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు కలిసి సన్మానిస్తూ ప్రమాణ స్వీకారం చేశారు.







Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram